

తెలంగాణ ప్రతి వార్త సంచలనం



హైదరాబాద్, విజయవాడ సంపుటి : 01 సంచిక : 253 బుధవారం 14 అక్టోబర్ 2026 పేజీలు : 8 వెల : 2/-

సౌదీ అరేబియా విమానాశ్రయాల పై హౌతీ దాడులను ఖండించిన పాకిస్థాన్



సౌదీ అరేబియాలోని కీలక విమానాశ్రయాల పై హౌతీ తిరుగుబాటుదారులు జరిపిన దాడులను పాకిస్థాన్ తీవ్రంగా ఖండించింది. ఈ దాడుల్లో తమ దేశ పౌరులు కూడా గాయపడటంతో, మక్కా ఉమ్మడి రక్షణ ఒప్పం దం కింద సౌదీ భద్రతకు పూర్తి అండగా నిలుస్తామని స్పష్టం చేసింది. సౌదీలోని రియాద్, అభా నగరాల్లోని అంతర్జాతీయ విమానాశ్రయాల పై వారాంతంలో జరిగిన దాడుల్లో పలువురు మరణించగా, వందలాది మంది గాయపడ్డారు.

– మిగతా2లో

ఎన్నికల కమిషనర్లకు చట్టపరమైన రక్షణ.. కేంద్రం, ఈసీకి సుప్రీంకోర్టు నోటీసులు!



ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ), ఇతర ఎన్నికల కమిషనర్లకు చట్టం ద్వారా కల్పించిన విస్తృత న్యాయపరమైన రక్షణను సవాలు చేస్తూ దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యం పై సుప్రీంకోర్టు మంగళవారం కేంద్ర ప్రభుత్వా నికి, భారత ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేసింది. ఈ రక్షణ రాజ్యాంగంలోని సమానత్వ హక్కు, భావ ప్రకటన స్వేచ్ఛకు సంబంధించిన నిబంధనలకు విరుద్ధమని 'అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్' (ఏడీఆర్) – మిగతా2లో

విదేశీ శక్తులతో కలిసి కమ్యూనిస్టుల కుట్ర



కమ్యూనిస్టులు, కాంగ్రెస్ కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నాయని కిషన్ రెడ్డి ఆరోపణ
వారి ధర్నాల వల్లే ఢిల్లీ మార్కెట్లు దెబ్బతిన్నాయని వ్యాఖ్య
పండుగ సీజన్‌లో చిన్న వ్యాపారులను నష్టపరుస్తున్నారన్న కేంద్రమంత్రి

2

సింగరేణి కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట...



సింగరేణి కార్మికులకు లాభాల వాటా ప్రకటన.
సింగరేణి లాభాల్లో కార్మికులకు 34 శాతం వాటా..
కాంట్రాక్ట్ కార్మికులకు రూ.5,500 బోనస్.
15 రోజుల్లో పెండింగ్ ఉద్యోగాల సమస్య పరిష్కారానికి చర్యలు..
కార్మికుల పిల్లలకు న్యాయం చేస్తామని ప్రకటించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.

సింగరేణి కార్మికుల సంక్షేమం, వారి కుటుంబాల అభివృద్ధి, కార్మికుల పిల్లలకు ఉద్యోగ అవకాశాల కల్పనే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుం టోందని స్పష్టం చేసింది. ఈ సందర్భంగా మంగళవారం ప్రజా భవన్‌లో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ పాల్గొన్నారు.

– మిగతా2లో

20 ఏళ్ల పోరాటానికి ఫలితం.. ఉపాధి హామీ ఎఫ్‌టీఈ ఉద్యోగులకు దసరా కానుక..



ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఎఫ్‌టీఈ ఉద్యోగులకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం దసరా కానుక అందించింది. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న గ్రాట్యుటీ సమస్యకు పరిష్కారం చూపుతూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సుమారు 3,800 మంది ఉద్యోగులకు గ్రాట్యుటీ ప్రయో జనం కల్పిస్తూ జీవో జారీ చేసింది.

– మిగతా2లో

హాస్టళ్లకు సరుకుల సరఫరా స్థానిక వెండర్లకే ఇవ్వాలి




హాస్టళ్ల సరకుల సరఫరాకు పీఎంయూ టెండర్లు రద్దు చేయాలని హరీశ్‌రావు డిమాండ్
దీనివల్ల చిరు వ్యాపారులకు మేలు, విద్యార్థులకు నాణ్యత అందుతుందని వెల్లడి
కమీషన్ల కోసం బ్లాక్‌లిస్ట్ సంస్థకు టెండర్ ఇచ్చారని తీవ్ర ఆరోపణ

కాంగ్రెస్ ప్రభుత్వం పై బీఆర్ఎస్ నేత సబితా ఇంద్రారెడ్డి తీవ్ర విమర్శలు

తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల నుంచి బలవంతంగా భూములు లాక్కుంటోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత సబితా ఇంద్రారెడ్డి తీవ్రస్థాయిలో ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఇంకా అలైన్‌మెంట్ ఖరారు చేయని బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు కోసం రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ చేపట్టడం పూర్తిగా చట్టవిరుద్ధమని ఆమె మండిపడ్డారు. – మిగతా2లో

ఏజెన్సీలోని కానిస్టేబుల్ పోస్టుల్లో ఎస్టీలకు 75 శాతం రిజర్వేషన్ ఇవ్వాలి



2

ప్రభుత్వం జారీ చేసిన 2026 పోలీస్ నోటిఫికేషన్ పై కవిత అభ్యంతరం
ఈ నిర్ణయంతో గిరిజన యువత 400లకు పైగా పోస్టులు కోల్పోతారని ఆరోపణ
సీఎం రేవంత్ రెడ్డి వెంటనే జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి

సింగరేణి కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట...

ఈ సందర్భంగా మంగళవారం ప్రజా భవన్‌లో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణ రావు, ఎమ్మెల్యేలు ప్రేమసాగర్ రావు, గండ్ర సత్యనారాయణ రావు తదితర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి ఈ సమావేశంలో పాల్గొని సింగరేణి కార్మికులకు సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు.

సింగరేణి లాభాల్లో కార్మికులకు 34 శాతం వాటా

సింగరేణి సంస్థ సాధించిన లాభాల్లో కార్మికులకు వాటా ప్రకటించడం ద్వారా వారి శ్రమకు తగిన గుర్తింపు కల్పించే దిశగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మొత్తం రూ.1,754 కోట్ల లాభాల నేపథ్యంలో కార్మికులకు 34 శాతం వాటాను ప్రకటించారు. సంస్థ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికులకు లాభాల్లో వాటా అందించడం వారి కష్టానికి తగిన గౌరవాన్ని అందించడమే కాకుండా, వారి కుటుంబాల ఆర్థిక భద్రతకు కూడా దోహదపడనుంది.సింగరేణి సంస్థలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు సైతం ప్రభుత్వం శుభవార్త అందించింది. కాంట్రాక్ట్ కార్మికులకు రూ.5,500 బోనస్ ప్రకటించడం ద్వారా వారి సంక్షేమం పట్ల ప్రభుత్వం తన నిబద్ధతను చాటుకుంది. సంస్థ అభివృద్ధిలో రెగ్యులర్ కార్మికులతో పాటు కాంట్రాక్ట్ కార్మికుల పాత్ర కూడా కీలకమని గుర్తిస్తూ వారికి ప్రయోజనాలు కల్పించే దిశగా నిర్ణయాలు తీసుకోవడం ప్రాధాన్యత సంతరించు కుంది. ఒక్కో ఉద్యోగికి సగటున రూ.1,53,912 అందనుంది. దీపావళి బోనస్ 1,10,250 చొప్పున ప్రకటించిన సంగతి తెలిసిందే.

కార్మికుల సొంతింటి కల సాకారం చేసే దిశగా ప్రభుత్వం

సింగరేణి కార్మికుల దీర్ఘకాలిక ఆకాంక్ష అయిన సొంతింటి కలను సాకారం చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. కార్మికులు, వారి కుటుంబాలు మెరుగైన జీవన ప్రమాణాలతో జీవించేందుకు అవసరమైన సంక్షేమ చర్యలకు ప్రాధాన్యత ఇస్తామని వెల్లడించింది. కార్మికుల ఆర్థిక భద్రతతో పాటు నివాస సదుపాయాల కల్పన కూడా ప్రభుత్వ లక్ష్యాల్లో భాగమని ఈ ప్రకటన స్పష్టం చేస్తోంది.

15 రోజుల్లో పెండింగ్ ఉద్యోగాల సమస్యకు పరిష్కారం

సింగరేణిలో పెండింగ్‌లో ఉన్న వారసత్వ ఉద్యోగాల సమస్యపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కీలక ప్రకటన చేశారు. విజిలెన్స్ విచారణలు, పెండింగ్ కేసుల కారణంగా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న కార్మికుల పిల్లలకు న్యాయం చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వెల్లడించారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టి, 15 రోజుల్లో ఉద్యోగాల కల్పనకు సంబంధించిన ప్రక్రియను ముందుకు తీసుకెళ్తామని ప్రకటించడం ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న కుటుంబాల్లో ఆశలు నింపింది. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. విజిలెన్స్ కేసులు పెండింగ్‌లో ఉండటంతో ఉద్యోగాల కోసం నిరీక్షిస్తున్న కార్మికుల పిల్లలకు న్యాయం జరిగేలా సంబంధిత అంశాలను పరిశీలించి తగిన నిర్ణయాలు తీసుకుంటామని ప్రభుత్వం వెల్లడించింది. ఎన్నో ఏళ్లుగా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న కుటుంబాలకు ఊరట కల్పించేందుకు ఈ చర్యలు ఉపయోగపడనున్నాయి.

కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యత

సింగరేణి సంస్థ తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తూ వేలాది కుటుంబాలకు జీవనాధారంగా ఉంది. బొగ్గు ఉత్పత్తి నుంచి విద్యుత్ రంగం వరకు సింగరేణి కార్మికుల శ్రమ ఎంతో కీలకమైనది. అలాంటి కార్మికుల సంక్షేమం, వారి కుటుంబాల భవిష్యత్తు, ఉద్యోగాల సమస్యల పరిష్కారం వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

హాస్టళ్లకు సరుకుల సరఫరా స్థానిక వెండర్లకే ఇవ్వాలి

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలకు సరకుల సరఫరా చేసే విధానం పై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సరకుల సరఫరా కోసం నూతనంగా ప్రవేశపెట్టిన పీఎంయూ (ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్) టెండర్లను తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విధానం స్థానిక చిరు వ్యాపారుల ప్రయోజనాలను తీవ్రంగా దెబ్బతీస్తుందని ఆరోపించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ, గతంలో మాదిరిగానే పాఠశాలను ఒక యూనిట్‌గా పరిగణించి, డీపీసీ (జిల్లా కొనుగోలు కమిటీ)ద్వారా స్థానిక వ్యాపారులకే సరఫరా బాధ్యతలు అప్పగించాలని స్పష్టం చేశారు. అప్పుడే చిరు వ్యాపారులకు భరోసా ఉంటుందని, విద్యార్థులకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందుతాయని పేర్కొన్నారు. స్థానిక వ్యాపారులకు అవకాశం ఇవ్వకుండా ఒకే సంస్థకు టెండర్లు అప్పగించడం వెనుక భారీగా కమీషన్ల ప్రయోజనాలు ఉన్నాయని ఆయన విమర్శించారు. "కేవలం కమీషన్ల కోసం కక్కుర్తిపడి, ఇప్పటికే బ్లాక్‌లిస్ట్‌లో ఉన్న ఒక సంస్థకు టెండర్లు కట్టబెట్టడం అత్యంత దుర్మార్గమైన చర్య" అని హరీశ్‌రావు మండిపడ్డారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని పునఃసమీక్షించుకుని పాత విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఒకవేళ తమ డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోని పక్షంలో, రాష్ట్రవ్యాప్తం గా పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం పై బీఆర్ఎస్ నేత సబితా ఇంద్రారెడ్డి తీవ్ర విమర్శలు

కేంద్ర ప్రభుత్వం ఇంకా అలైన్‌మెంట్ ఖరారు చేయని బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు కోసం రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ చేపట్టడం పూర్తిగా చట్టవిరుద్ధమని ఆమె మండిపడ్డారు. కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటనను ప్రస్తావిస్తూ, బుల్లెట్ ట్రైన్ రూట్ మ్యాప్ ఇంకా ఖరారు కాలేదని, అలాంటప్పుడు బహదూర్‌గూడలో పోలీసుల రక్షణతో రైతుల భూములను ఎందుకు తీసుకున్నారని సబిత ప్రశ్నించారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా వేలాది ఎకరాలను ప్రభుత్వం అనవసరంగా సేకరిస్తోందని, సీఎం రేవంత్ రెడ్డికి ఇంత భూదాహం ఎందుకో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులను పంటలు వేయవద్దని సలహా ఇస్తోందని... కనీసం కరెంట్, సాగు, తాగునీరు కూడా అందించలేని దుస్థితిలో ఉందని ఆమె విమర్శించారు. మెట్రో టెండర్లు రద్దు చేసిన ప్రభుత్వం ఇప్పుడు బుల్లెట్ ట్రైన్ల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. కొత్వాల్‌గూడ నుంచి కొడంగల్‌కు కొత్త రహదారి అవసరం ఏముందని నిలదీశారు. భూములు అమ్మి పాలన చేయాలని ప్రభుత్వం చూస్తోందని ఆరోపించారు. నాదర్‌గూల్‌లోని ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తులు కబ్జా చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, భూసేకరణ ఒత్తిడితో కొడంగల్ నియోజకవర్గంలో రైతులు ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇలాంటి కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని ఆమె హితవు పలికారు.

ఏజెన్సీలోని కానిస్టేబుల్ పోస్టుల్లో ఎస్టీలకు 75 శాతం రిజర్వేషన్ ఇవ్వాలి

తెలంగాణ ఏజెన్సీ ప్రాంతాల్లోని కానిస్టేబుల్ పోస్టుల్లో షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ)కు 75 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే జోక్యం చేసుకోవాలని ఆమె కోరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1988లో జారీ చేసిన జీవో 109, తెలంగాణ ఏర్పడిన తర్వాత 2018లో విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ 49 ప్రకారం ఏజెన్సీ ప్రాంతాల్లోని కానిస్టేబుల్ ఉద్యోగాల్లో ఎస్టీలకు 75 శాతం రిజర్వేషన్ కల్పించాలని కవిత పేర్కొన్నారు. అయితే, పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఇటీవల జారీ చేసిన 2026 పోలీస్ రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్‌లో ఈ నిబంధనను అమలు చేయలేదని ఆమె ఆరోపించారు. దీనివల్ల ఆదివాసీ, గిరిజన యువత కానిస్టేబుల్ ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఏర్పడిందన్నారు. గతంలో 2015, 2018, 2022 సంవత్సరాల్లో విడుదలైన కానిస్టేబుల్ నోటిఫికేషన్లలో ఏజెన్సీ ప్రాంతాల్లోని ఆదివాసీ, గిరిజన యువతకు 75 శాతం రిజర్వేషన్లు అమలు చేశారని గుర్తుచేశారు. కానీ, 2026 నోటిఫికేషన్‌లో ఎందుకు అమలు చేయడం లేదని ఆమె ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ నిర్ణయంతో ఆసిఫాబాద్, నాగర్‌కర్నూల్, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, ఆదిలాబాద్, మంచిర్యాల, వరంగల్, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లోని గిరిజన యువత 400కు పైగా కానిస్టేబుల్ పోస్టులను కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. హోంమంత్రిత్వ శాఖను కూడా పర్యవేక్షిస్తున్న రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి, 2026 కానిస్టేబుల్ రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్‌లో అవసరమైన సవరణలు చేసి ఆదివాసీ, గిరిజన యువతకు పూర్తి న్యాయం చేయాలని కవిత డిమాండ్ చేశారు.

సౌదీ అరేబియా విమానాశ్రయాల పై హౌతీ దాడులను ఖండించిన పాకిస్థాన్

సౌదీ అరేబియాలోని కీలక విమానాశ్రయాల పై హౌతీ తిరుగుబాటుదారులు జరిపిన దాడులను పాకిస్థాన్ తీవ్రంగా ఖండించింది. ఈ దాడుల్లో తమ దేశ పౌరులు కూడా గాయపడటంతో, మక్కా ఉమ్మడి రక్షణ ఒప్పందం కింద సౌదీ భద్రతకు పూర్తి అండగా నిలుస్తామని స్పష్టం చేసింది. సౌదీలోని రియాద్, అభా నగరాల్లోని అంతర్జాతీయ విమానాశ్రయాలపై వారాంతంలో జరిగిన దాడుల్లో పలువురు మరణించగా, వందలాది మంది గాయపడ్డారు. వీరిలో ఆరుగురు పాకిస్థానీయులు కూడా ఉన్నట్లు ప్రభుత్వం ధ్రువీకరించింది. ఈ దాడులపై పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ సోమవారం తీవ్రంగా స్పందించారు. "సౌదీ అరేబియాపై ఎలాంటి దురాక్రమణనైనా సహించబోం. సౌదీ సోదరులకు అన్ని విధాలా అండగా నిలుస్తాం, వారికి పూర్తి సహకారం అందిస్తాం" అని ప్రధాని షరీఫ్ స్పష్టం చేశారు. పౌరులే లక్ష్యంగా దాడులు చేయడం అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించడమేనని విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ అన్నారు. పాకిస్థాన్, టర్కీ, సౌదీ అరేబియా మధ్య కుదిరిన మక్కా ఉమ్మడి రక్షణ ఒప్పందం ప్రకారం ఈ మూడు దేశాలు పరస్పరం సైనికంగా సహకరించుకోవాల్సి ఉంది. అక్టోబర్ 5న రియాద్‌లో జరిగిన సమావేశంలో సౌదీలో బలగాలను వేగంగా మోహరించాలని నిర్ణయించారు. అయితే, పాకిస్థాన్, టర్కీల పాత్ర ప్రత్యక్ష యుద్ధంలో పాల్గొనడం కాదని, నిఘా, వైమానిక రక్షణ, సాంకేతిక సహకారం వంటి సహాయక చర్యలకే పరిమితమవుతుందని పాక్ రక్షణ మంత్రి గతంలోనే తెలిపారు. ఒకవైపు సౌదీకి మద్దతు ప్రకటిస్తూనే, హౌతీలకు మిత్రపక్షంగా ఉన్న ఇరాన్‌తో పాకిస్థాన్ దౌత్యపరమైన సమతుల్యతను పాటిస్తోంది. సౌదీ భూభాగాన్ని రక్షించేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ, యెమెన్‌లో విస్తృత యుద్ధంలో భాగం కాకూడదని పాక్ భావిస్తున్నట్లు విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.

20 ఏళ్ల పోరాటానికి ఫలితం.. ఉపాధి హామీ ఎఫ్‌టీఈ ఉద్యోగులకు దసరా కానుక..

మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో దాదాపు 20 ఏళ్లుగా ఉద్యోగులు చేస్తున్న పోరాటానికి ఫలితం దక్కిందని ఉద్యోగ సంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగుల సర్వీసు, రిటైర్మెంట్‌కు సంబంధించిన నిబంధనల ప్రకారం కనీసం రూ.4 లక్షల గ్రాట్యుటీతో పాటు, పదేళ్ల సర్వీసు పూర్తిచేసే ఉద్యోగులకు రూ.10 లక్షల వరకు ప్రయోజనం లభించనున్నట్లు పేర్కొన్నారు. ఈ నిర్ణయంతో దీర్ఘకాలంగా సేవలందిస్తున్న ఉద్యోగులకు రిటైర్మెంట్ సమయంలో ఆర్థిక భరోసా లభించనుంది. తమ సమస్యను పరిష్కరించేందుకు చొరవ చూపిన మంత్రి సీతక్కకు ఎఫ్‌టీఈ ఉద్యోగుల సంఘం కృతజ్ఞతలు తెలిపింది. అలాగే గ్రాట్యుటీ మంజూరుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఉద్యోగులు ధన్యవాదాలు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న తమ డిమాండ్ నెరవేరడం పట్ల ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ఉద్యోగుల హక్కులు, ఆత్మగౌరవానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, ఏళ్ల తరబడి పరిష్కారం కాని సమస్యలకు దశల వారీగా పరిష్కారం చూపుతున్నామని పేర్కొన్నారు. కష్టపడి పనిచేసిన ఉద్యోగులు పదవీ విరమణ తర్వాత ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకూడదన్నదే ప్రభుత్వ సంకల్పమని తెలిపారు. దీర్ఘకాలం సేవలందించిన ఉద్యోగులకు జీవిత చరమాంకంలో ఆర్థిక భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నామని వెల్లడించారు. ఈ నేపథ్యంలో గ్రాట్యుటీ మంజూరు నిర్ణయం ఎఫ్‌టీఈ ఉద్యోగులకు ఎంతో ఊరటనివ్వనుంది. ఈ నిర్ణయం ఉద్యోగుల్లో భరోసాను పెంచడంతో పాటు, భవిష్యత్తులో తమ కుటుంబాల ఆర్థిక భద్రతకు తోడ్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

విదేశీ శక్తులతో కలిసి కమ్యూనిస్టుల కుట్ర

దేశంలో అరాచకం సృష్టించేందుకు కమ్యూనిస్టులు, కాంగ్రెస్ పార్టీలు విదేశీ శక్తులతో కలిసి కుట్ర పన్నుతున్నాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. ఢిల్లీలో నిరసనల పేరుతో ఈ పార్టీలు ఉద్దేశపూర్వకంగా దేశ ఆర్థిక వ్యవస్థను, శాంతిభద్రతలను దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నాయని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన కిషన్ రెడ్డి... కమ్యూనిస్టుల పాత్రపై ప్రత్యేకంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. "కాంగ్రెస్, కమ్యూనిస్టులు చేస్తున్న ధర్నాల వల్ల ఢిల్లీ మార్కెట్ పూర్తిగా దెబ్బతింది. దసరా, దీపావళి వంటి పండుగ సీజన్‌లో చిన్న దుకాణదారులు సరుకులు తెచ్చుకోలేని దుస్థితిని కల్పించారు. కుట్రపూరితంగా ఢిల్లీ ప్రజల జీవనాన్ని అస్తవ్యస్తం చేస్తూ వ్యాపారుల పొట్ట కొడుతున్నారు" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ తన స్థాయిని మరిచి చిల్లర రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. రాహుల్ గాంధీ, కాంగ్రెస్, కమ్యూనిస్టులు ప్రజాస్వామ్య హక్కులను దుర్వినియోగం చేస్తూ దేశ ప్రతిష్టను మంటగలుపుతున్నారని విమర్శించారు. ప్రధాని మోడీ, అమిత్ షా, అజిత్ దోవల్‌ను లక్ష్యంగా చేసుకుని బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం పై విమర్శలు చేయడంలో తప్పులేదని, కానీ రాజ్యాంగబద్ధ సంస్థలను నిర్వీర్యం చేసేలా వ్యవహరించడం దారుణమని ఆయన పేర్కొన్నారు.

ఎన్నికల కమిషనర్లకు చట్టపరమైన రక్షణ.. కేంద్రం, ఈసీకి సుప్రీంకోర్టు నోటీసులు!

ఈ రక్షణ రాజ్యాంగంలోని సమానత్వ హక్కు, భావప్రకటన స్వేచ్ఛకు సంబంధించిన నిబంధనలకు విరుద్ధమని 'అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్' (ఏడీఆర్) తన పిటిషన్‌లో పేర్కొంది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చి, జస్టిస్ వి.మోహనలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై స్పందించింది. కేంద్రం, ఎన్నికల సంఘం తమ సమాధానాలను సమర్పించాలని ఆదేశించింది. తదుపరి విచారణను నవంబర్ 2న చేపట్టే అవకాశం ఉంది.

అసలు వివాదం ఏంటి?


2023లో తీసుకొచ్చిన చీఫ్ ఎలక్షన్ కమిషనర్, ఇతర ఎలక్షన్ కమిషనర్ల (నియామకం, సేవా నిబంధనలు, పదవీకాలం) చట్టంలోని సెక్షన్ 16 ఈ వివాదానికి కేంద్రంగా ఉంది. ఈ నిబంధన ప్రకారం.. ఎన్నికల ప్రధాన కమిషనర్‌గా లేదా ఎన్నికల కమిషనర్‌గా పనిచేసిన వ్యక్తి, తన అధికారిక విధుల నిర్వహణలో లేదా విధులు నిర్వహిస్తున్నట్లు భావించి చేసిన చర్యలు, మాట్లాడిన మాటలకు సంబంధించి ఆయనపై సివిల్, క్రిమినల్ కేసులను కోర్టులు స్వీకరించకూడదు. ఇప్పటికే కొనసాగుతున్న అలాంటి కేసులను కూడా కొనసాగించకూడదని ఈ సెక్షన్ పేర్కొంటోంది. ఈ రక్షణ విధుల్లో ఉన్నవారికే కాకుండా, గతంలో ఆ పదవుల్లో పనిచేసినవారికీ వర్తిస్తుంది. అయితే, ఈ నిబంధన రాజ్యాంగబద్ధతనే ఏడీఆర్ సవాలు చేసింది.

ఏడీఆర్ అభ్యంతరాలేంటి?

సెక్షన్ 16 రాజ్యాంగంలోని ఆర్టికల్ 14లోని సమానత్వ హక్కు, ఆర్టికల్ 19లోని స్వేచ్ఛకు సంబంధించిన హక్కులను ఉల్లంఘిస్తోందని ఏడీఆర్ వాదిస్తోంది. ఎన్నికల కమిషనర్లకు ఇంత విస్తృత రక్షణ కల్పించడం వల్ల వారి చర్యలపై జవాబుదారీతనం తగ్గుతుందని పిటిషన్‌లో పేర్కొంది. అధికార దుర్వినియోగం లేదా అవినీతికి సంబంధించిన ఆరోపణలపై న్యాయపరమైన పరిశీలనకు అడ్డంకులు ఏర్పడే అవకాశం ఉందని అభ్యంతరం వ్యక్తం చేసింది. ఎన్నికల సంఘం పనితీరు, దాని అధికారాల వినియోగంపై కూడా సుప్రీంకోర్టులో వేర్వేరు పిటిషన్లు విచారణకు వస్తున్నాయి. ప్రస్తుత సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ఎన్నికల సంఘానికి చెందిన అధికారాలను వ్యక్తిగతంగా వినియోగించగలరా లేదా ఆ సంస్థ తరఫున ఏకపక్షంగా వ్యవహరించగలరా అనే అంశంపై దాఖలైన మరో పిటిషన్‌పై కూడా అక్టోబర్ 5న ధర్మాసనం కేంద్రానికి, ఎన్నికల సంఘానికి, ముగ్గురు ఎన్నికల కమిషనర్లకు నోటీసులు జారీ చేసింది.

సంపాదకీయం

లంచాల్లో మనం విశ్వగురువులం!



ప్రతివారం ఇద్దరో ముగ్గురో ప్రభుత్వ ఉద్యోగులు లంచాలు తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ దాడుల్లో పట్టుబడుతూనే ఉన్నారు. సాధారణంగా ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాల్లో చట్టాన్ని ఉల్లంఘించడానికో, తప్పులు చేయడానికో లంచం అడుగుతారు. కానీ, చట్టబద్ధంగా చేయాల్సిన పనిని నిర్వర్తించడానికి సైతం లంచం డిమాండ్ చేసే సంస్కృతి మన దేశంలో మాత్రమే కనిపిస్తోంది! మన ప్రభుత్వోద్యోగులు తాము నిర్వర్తించాల్సిన అధికారిక బాధ్యతను వ్యక్తిగత ఆదాయ మార్గంగా మార్చుకుని, లంచం ఇవ్వగలిగే వారికే సేవలు అందించడం ప్రారంభించి చాలా కాలమైంది. నిత్యం ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ తిరగాల్సి వచ్చే సామాన్యులకు ఈ అవినీతి తీవ్రత, దాని విస్తృతి ఎంత దారుణంగా ఉన్నాయో స్పష్టంగా తెలుసు.సమాజంలో మధ్యతరగతి వర్గానికి ఈ అవినీతి అసలు ఒక సమస్యగానే కనిపించకపోవచ్చు. కొందరు ప్రభుత్వ ఉద్యోగులు కోట్లు వెచ్చించి గేటెడ్ కమ్యూనిటీల్లో ఇళ్లు కొంటున్నారు, పిల్లలను విదేశాల్లో చదివిస్తున్నారు, నూతన దంపతుల హనీమూన్‌ను మాల్దీవులలో ఏర్పాటు చేస్తున్నారు. ఇవన్నీ కేవలం తమ నెల జీతంతోనే సాధించామని చెప్పే స్థితి లేదు. మరోవైపు, 'ఇప్పటికీ అద్దె కొంపలోనే ఉన్నాం' అని ఆవేదన చెందే గృహిణి, తన భర్త నిజాయితీని మెచ్చుకోవడానికి బదులు అతని చేతగానితనాన్ని ఎత్తి చూపుతుంది. 'కుటుంబంలో ఒక్కరికి సర్కారీ కొలువు వస్తే, వంశమంతా బాగుపడింది' అనే మెచ్చుకోలు వెనుక బినామీ ఆస్తులు, అవినీతి సంపాదనతో కూడిన లోతైన లంకె దాగి ఉంది.ఆ ఐఏఎస్ అధికారి మంచి పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్నారు' అనే వార్తలు, సమాజంలో అవినీతి ఏ స్థాయిలో సాధారణీకరణ అయిందో చాటి చెబుతున్నాయి. 'ఆదాయం వచ్చే సీటు మారితే నెలకు లక్షల్లో నష్టం జరుగుతుంది' అనే వారిలో, లంచాన్ని తమ హక్కుగా భావించే తీరు కనిపిస్తుంది. 'అందరూ చేసే పనే కదా!' అనే మాటలో అవినీతికి సమర్థన లభిస్తుండగా.. 'నేనొక్కడినే తిన్నానా? పైన ఉన్న వారికీ తినిపించలేదా?' అనే వాదనల్లో అవినీతి ముఠాల అక్రమ వలయం స్పష్టమవుతోంది. 'నీతిగా ఉండటానికి నేనేమైనా గాంధీనా?' అనే సమాధానం చూస్తే, నేటి సమాజంలో నిజాయితీ ఎంత అరుదైన విషయంగా, చులకనగా మారిపోయిందో అర్థమవుతుంది.వదవీ విరమణ చేసిన తరువాత గౌరవంగా విశ్రాంతి తీసుకోకుండా, ఎన్నికల వైపు లంఘించేవారు దానిని ఒక సహజ పరిణామంగా చిత్రీకరిస్తున్నారు! ఇటువంటి వారు రాజకీయాల్లో చేరుతున్నంత కాలం, ప్రభుత్వం అవినీతికి వ్యతిరేకమని నమ్మడం కష్టం. అలాగే, విద్యారంగాన్ని వ్యాపారంగా మార్చి కోట్లు ఆర్జించిన వ్యక్తులు, సేవ చేయడానికే రాజకీయాల్లోకి వస్తున్నారని ఎవరూ నమ్మడం లేదు. నీతిగా బతకడం అంటే జీవితంలో ఓడిపోవడమే అని భావించే సమాజంలో, అధికారంలో ఉన్నవారు పదే పదే గెలుస్తుంటే వారు లంచాలు తిననట్టా? లేదా ఇతరులకు తినిపించనట్టా? మనకు చూపిస్తున్న దృశ్యం వెనుక ఉన్న వాస్తవాన్ని ఎందుకు గుర్తించలేకపోతున్నాం?ఏదైనా ఒక శాఖలోని ఉద్యోగి అవినీతి సొమ్ముతో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడినప్పుడు-- 'ఇది మా శాఖకు ఎంతో చెడ్డపేరు తెచ్చిపెట్టింది' అని బహిరంగంగా ఖండించిన మంత్రులు ఉన్నారా? లేరు. వారి ఈ మౌనం వెనుక దాగి ఉన్న నిండు సత్యాలేమిటి? ఒక లాభసాటి పదవిని ఎలా దక్కించుకోవాలో, ఆ సీటులో కూర్చుని ఎవరు ఏ స్థాయిలో చెలరేగిపోతున్నారో సంభ్రమాశ్చర్యాలతో చర్చించుకునే ముఠాలకు అధికార కారిడార్లలో కొదవలేదు. అవినీతిని ఒక కళాత్మక నైపుణ్య స్థాయికి తీసుకెళ్లిన వారి పట్ల సమాజంలోనూ, తోటి అధికారుల్లోనూ ఒక రకమైన గౌరవం పెరిగిపోతోంది. ప్రత్యేక శిక్షణ లేకుండానే లంచాల ఆర్జనలో ఇటువంటి 'నైపుణ్యం' సాధించడం సాధ్యం కాదు. ఇలాంటి అధికారులకు ఇతర శాఖల నుంచి కూడా తీవ్రమైన డిమాండ్ ఉంటుంది! నిబంధనలను పక్కనపెట్టి నిధులు రాబట్టగల నేర్పరులైన ఇటువంటి అధికారులను వెతికి మరీ మంత్రుల పేషీల్లో ప్రత్యేక అధికారులుగానో, సలహాదారులుగానో నియమించుకుంటున్నప్పుడు.. సాదాసీదా ఉద్యోగి మాత్రం మేతమేయకుండా గట్టు మీద కూర్చుంటాడా? నిఘా వ్యవస్థలు కునుకు తీస్తున్నప్పుడు ఆ ఉద్యోగి హఠాత్తుగా కోట్లు పోగేసినట్టు చెప్పడం కుదురుతుందా? 'వేల కోట్లు కొల్లగొట్టిన బడా తిమింగలాలను వదిలేసి, కేవలం వందల కోట్లు కూడబెట్టిన చిన్న చేపలను మాత్రమే పట్టుకున్నారు' అనే విమర్శే ఇక్కడ సత్యానికి చాలా దగ్గరగా ఉంటుంది.

డీఎస్సీ-2008 అభ్యర్థులకు హైకోర్టులో ఎదురుదెబ్బ.. మూడు పిటిషన్లు కొట్టివేత!



తెహెల్కా న్యూస్ (అక్టోబర్ 13) హైదరాబాద్ :

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహించిన డీఎస్సీ-2008 ఉపాధ్యాయ నియామకాలపై తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఈ నియామకాలకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 28 సవరణను సవాల్ చేస్తూ దాఖలైన మూడు పిటిషన్లను హైకోర్టు ధర్మాసనం కొట్టివేసింది.

-జీవో నంబర్ 28పై అభ్యంతరాలు

2008 డిసెంబర్‌లో విడుదల చేసిన అసలు నోటిఫికేషన్ ప్రకారమే డీఎస్సీ-2008 ఎంపిక ప్రక్రి యను పూర్తి చేయాలని కోరుతూ పలువురు అభ్యర్థ లు కోర్టును ఆశ్రయించారు. నోటిఫికేషన్ విడుదలైన తర్వాత జీవో నంబర్ 28ను జారీ చేసి, సంబంధిత నిబంధనల్లోని రూల్ 7కు ప్రొవిజన్ జోడించడం సరికాదని బీఈడీ అభ్యర్థులు తమ పిటిషన్లలో పేర్కొన్నారు.

-నియామకాలు పూర్తయినందున..

ఈ పిటిషన్లపై సుదీర్ఘ విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం కీలక అంశాలను పరిశీలించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల విభజన అనంతరం రెండు రాష్ట్ర ప్రభుత్వాలు నియామక ప్రక్రియను కొనసాగించాయని, ఎంపికైన అభ్యర్థులకు పోస్టిం గులు కూడా ఇచ్చాయని పేర్కొంది. ఈ పరిస్థితుల్లో జీవో నంబర్ 28 సవరణపై తాము కోరిన విధంగా ఆదేశాలు ఇవ్వలేమని స్పష్టం చేస్తూ మూడు రిట్ పిటిషన్లను కొట్టివేసింది. దీంతో డీఎస్సీ-2008 నియామకాలపై దాఖలైన ఈ పిటిషన్లకు ముగింపు పలికినట్లయింది.

భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి రీ-సర్వే

-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

తెహెల్కా న్యూస్అక్టోబర్ 13 మంచిర్యాల జిల్లా ప్రతినిధి :

భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడంతో పాటు భూముల హద్దులను పక్కాగా నిర్ధారించి, భూ రికార్డులలో పారదర్శకత లక్ష్యంగా ప్రభుత్వం రీ-సర్వే కార్యక్రమాన్ని చేపట్టిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని చెన్నూరు మండలం కోనంపేట గ్రామంలో ఏర్పాటు చేసిన సమగ్ర భూ సర్వే అవగాహన సదస్సుకు మండల తహసిల్దార్ మల్లికార్జున్, అధికారులతో కలిసి హాజర య్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ...రీ సర్వే లో భాగంగా జిల్లాలోని ప్రతి మండలంలో తొలి విడతగా 2 గ్రామాలను ఎంపిక చేసి ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని తెలిపా రు. పాత భూ రికార్డులలోని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, భూముల విస్తీర్ణం, హద్దులు,యాజమాన్య వివరాలకు సంబం ధించి ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందని తెలిపారు.కొన్ని సందర్భాలలో వాస్తవంగా ఉన్న భూమి కంటే రికార్డులలో ఎక్కువ విస్తీర్ణం నమోదవడం, భూమి ఎక్కువగా ఉన్నప్పటికీ రికార్డులలో తక్కువగా నమోదవడం,భూ ఆక్రమణలు, హద్దుల వివాదాలు, గ్రామాల సరిహద్దులకు సంబం ధించిన సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని. రీ-సర్వే ద్వారా ప్రతి భూమిని క్షేత్రస్థాయిలో కొలిచి,హద్దులను సాంకేతిక పరికరాల సహాయంతో వాస్తవ విస్తీర్ణాన్ని నిర్ధారించి సంబంధిత రికార్డులు, మ్యాపులను సిద్ధం చేయడం జరుగు తుందని తెలిపారు. గ్రామాల సరిహద్దులలో ప్రభుత్వ భూములు ,ఇతర భూముల ఆక్రమణలకు సంబంది ,ంచిన సమస్యలను రీ-సర్వే ద్వారా గుర్తించి, నిబం ధనల ప్రకారం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుం టామని తెలిపారు.రీ-సర్వే నిర్వహించే తేదీకి సంబం ధించి భూయజమానులకు ముందుగానే నోటీసులు



అందజేయడం జరుగుతుందని, భూముల కొలతలు నిర్వహించే తేదీకి కనీసం వారం రోజుల ముందే సమాచారం అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నోటీసులో పేర్కొన్న తేదీన భూయజ మానులు తప్పనిసరిగా తమ భూముల వద్ద అందుబా టులో ఉండాలని,వాస్తవ హద్దులను సర్వే సిబ్బందికి చూపించి, రికార్డులలో నమోదైన విస్తీర్ణం, క్షేత్రస్థా యిలో ఉన్న విస్తీర్ణాన్ని పరిశీలించుకోవాలని తెలిపా రు. రీ-సర్వే పూర్తయిన అనంతరం ప్రతి భూమికి సంబంధించిన హద్దులు,విస్తీర్ణం, యాజమాన్య వివరా లతో మ్యాపులు రూపొందిస్తామని, భవిష్యత్తులో భూ ముల క్రయవిక్రయాలు జరిగినప్పుడు సంబంధిత రికార్డులు, మ్యాపుల ఆధారంగా భూమి బదిలీ వివరా లను నమోదు చేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.తద్వారా భూముల హద్దుల విషయంలో తలెత్తే వివాదాలను తగ్గించడంతో పాటు,భూముల యాజమాన్య వివరాలను స్పష్టంగా నిర్వహించేందుకు వీలు కలుగుతుందని తెలిపారు. భూముల రికార్డుల నిర్వహణ మరింత పారదర్శకంగా మారుతుందని తెలిపారు. భూయజమానుల సహకారం ఉంటే నిర్ణీత సమయంలో సర్వే పూర్తి చేసి, సంబంధిత మ్యాపులను సిద్ధం చేయడంతో పాటు, నిబంధనల ప్రకారం కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల జారీకి చర్యలు తీసుకో వచ్చని తెలిపారు. జిల్లాలోని నెన్నెల మండల ంలోని 2 గ్రామాలలో, తాండూరు మండలంలోని రాంపూర్



గ్రామంలో రీ-సర్వే నిర్వహించగా, సుమారు 95 శాతం వరకు సమస్యలు పరిష్కారమయ్యాయని, వారసత్వంగా వచ్చిన భూముల పంపకం,కుటుంబ సభ్యుల మధ్య భూముల వాటాల విషయంలో ఒప్పం దాలు లేకపోవడం వంటి కొన్ని సమస్యలు మినహా, అనేక భూ వివాదాలను పరిష్కరించేందుకు రీ-సర్వే దోహదపడిందని తెలిపారు.అంతకుముందు మండల కేంద్రంలో కొనసాగుతున్న వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహ నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులను పరిశీలించి ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. గోదా వరి పుష్కర ఘాట్ పనులను మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ తో కలిసి పరిశీలించి పనులు వేగవంతం చేయాలని తెలిపారు.చెన్నూర్ మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న అమృత్ 2.0 పథకం పనులను పరిశీలించి పనులను వేగవంతం చేసి ప్రతి ఇంటికి నిరంతరం త్రాగునీరు సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండలంలోని సోమనపల్లి లో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటి గ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని తెలిపారు.ఈ కార్యక్ర మంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా అధికారులు, సిబ్బంది విధులు నిర్వహించాలి

- కమీషనర్ ప్రఫుల్ దేశాయ్.

తెహెల్కా న్యూస్ అక్టోబర్ 12 కరీంనగర్ ప్రతినిధి :

కరీంనగర్ నగరపాలక సంస్థ పాలనా వేగవంతం, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా అధికారులు, సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహించాలని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ ఆదేశిం చారు. కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో మంగళవారం ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, ఇతర సెక్షన్ల అధికారులు, సిబ్బందితో సమీక్షా సమా వేశం జరిగింది. నగరపాలక సంస్థకు చెందిన ఆస్తుల వివరాలు వాటి బాధ్యత, సీఎం ప్రజావాణీ, ప్రజావాణీ వినతుల పరిష్కారం, బయోమెట్రిక్ హాజరు, ఈ ఆఫీస్ వినియోగం తదితర అంశాలపై కమీషనర్ సుదీర్ఘంగా చర్చించారు. విభాగాల వారిగా పెండింగ్ లో ఉన్న పనుల పురోగతి, మున్సిపల్ కార్యాలయంలో విభాగాల వారిగా ఉన్న వసతి సౌకర్యాలు, ఫర్నిచర్ తదితర విషయాలను ఆరా తీశారు. పలు సూచనలు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ కరీంనగర్ నగరపాలక సంస్థకు చెందిన ఆస్థులు (ప్రాపర్టీలు) ఓపెన్ స్థలాలు, భవనాలు, నగరంలోని పార్కులు, వాటి స్థలాలు, రిజర్వాయర్లు, ఫిల్టర్ బెడ్, క్రీడ ప్రాంగణాలు, వైకుంఠదామాలు, ఎస్టీపీ,ఎఫ్ ఎస్ టీపి, ఏబిసి సెంటర్, మార్కెట్లు, స్లాటర్ హౌజ్ లు, వైకుంఠదామాలు, పట్టన ప్రకృతి వనాలు,



నర్సరీలు, డంపింగ్ యార్డులు, పారిశుధ్య వాహనాల వివరాలు, వార్డు కార్యాలయాలు, బస్తీదవఖానాలు, షెటర్లు, నైట్ ఫుడ్ కోర్టు, డీఆర్ సీసీ, రైతు బంజారాలు, కమ్యూనిటీ భవనాలు, ఓహెచ్ ఆర్ పంపు సెట్లు, లైబ్రరీ రీడింగ్ రూం లు, తదితర ఆస్తుల వివరాలను సమగ్రంగా రికార్డు చేసి.. ఆస్తుల పరిరక్షణ కు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. నగరపాలక సంస్థ ప్రాపర్టీలకు సంబంధించి సమగ్రంగా వివరాలు ప్రస్తుత స్టెటస్ ఫొటోలతో అందించాలన్నారు. ఆస్తుల పరిరక్షణ కోసం కంపౌండ్ వాల్ నిర్మాణం లేని వాటికి ప్రణా ళికలు చేసి కంపౌండ్ వాల్ నిర్మించేలా చర్యలు తీస్కో వాలన్నారు. సీఎం ప్రజావాణీ ఁప్రజావాణీ వినతు లను పెండింగ్ లేకుండ పరిష్కరిం చాలన్నారు. ఒక్క దరఖాస్తును పెండింగ్ లేకుండ చూడాలన్నారు. బాధి తులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాల న్నారు. ప్రభుత్వ, ఔట్ సోర్సింగ్, ఉద్యోగులు, సిబ్బం ది, కార్మీకులు బయోమెట్రిక్ హాజరు విధానాన్ని పక్కగా అమలు చేయాల న్నారు. సరైన సమయపాలన పాటించా లన్నారు. పాలనలో పారదర్శకత వేగం పెంచేందుకు ఈ ఆఫీస్ విధానాన్ని పూర్తి స్థాయిలో వినియోగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఫైళ్ల కదలిక డిజిటల్ విధానంలోనే కార్యకలాపాలు సాగేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ అదనపు కమీష నర్ ఆయాజ్, డిప్యూటీ కమీషనర్లు ఖాదర్ మొహియుద్దీన్, వేణు మాధవ్, అసిస్టెంట్ కమీషనర్ రాజమనోహర్, ఈఈ లచ్చిరెడ్డి, డీఈలు దేవేందర్, ఓం ప్రకాష్, వెంకటే శ్వర్లు, డీసిపి బషిరొద్దిన్, ఏసిపిలు వేణు, శ్రీధర్, ఏఈలు, టిపిఎస్ లు, సూపరింటెండెంట్లు, తదిత రులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వసతులు కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి

బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ఆదేశాలు

కుత్బుల్లాపూర్ : అక్టోబర్ 13 : తెహెల్కా న్యూస్

కుత్బుల్లాపూర్ సుభాష్ నగర్ డివిజన్ వాసు లేఔట్ కాలనీలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ పాదయాత్ర నిర్వహించారు. ఈ సంద ర్భంగా కాలనీలో విద్యుత్ తీగలు ప్రమాదకరంగా ఉన్నాయని, పారిశుద్ధ్య నిర్వహణ సరిగా లేదని, మౌళిక వసతులను మెరుగు పరిచాలని కాలనీ వాసు లు ఎమ్మెల్యేను కోరారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మాట్లాడుతూ సుభాష్ నగర్ వాసు లే ఔట్ లో గతంలో ఎన్నో రకాల మౌలిక వసతులను కాలనీ అభివృద్ధికి అనుగు ణంగా అభివృద్ధి పరిచామని, నూతనంగా ఏర్పాటైన కొన్ని గల్లీలల్లో త్రాగునీటి సరఫరా, సీసీ రోడ్లు వంటి మౌలిక వసతులను పూర్తిస్థాయిలో అభివృద్ధి పరుస్తామన్నారు కాలనీలో ప్రజలకు ప్రమాద భరితంగా ఉన్న విద్యుత్ తీగలను వెంటనే మార్చాలని, అదేవిధంగా దోమల బెడదను నివారించేందుకు క్రమం తప్పకుండా ఫాగింగ్ చేసేలా చర్యలు చేపట్టాల న్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉప కమీషనర్ లావణ్య, వివిధ విభాగాల అధికా రులు, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు బలరాం రెడ్డి, ఇస్మాయిల్, గుబ్బాల లక్ష్మీ నారాయణ, కోల శ్రీకాంత్, సరస్వతి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు పద్మలతా రెడ్డి, కాలనీ వాసులు భాస్కర్ రెడ్డి, హరీష్,



రమణయ్య, రాంబాబు, శ్రీనివాస్, యోగేష్, ఆది నారాయణ, భాస్కర్ రావు, వెంకటేష్, వందన, స్వాతి, నిత్య, లక్ష్మీ, వసంత తదితరులు పాల్గొన్నారు.

జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి ,సీనియర్ సివిల్ జడ్జి బాలల గృహం, వృద్ధాశ్రమాలను సందర్శించారు

అమీర్ హుస్సేన్, క్రైమ్ బ్యూరో చీఫ్ తెహెల్కా న్యూస్

జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ (సెషన్స్ విభాగం, నాంపల్లి, హైదరాబాద్) కార్యదర్శి ఎ. శ్రీదేవి, ముషీరాబాద్‌లోని 'నింటిగేల్ చిల్డ్రన్స్ హోమ్' (బాలల గృహం) 'సిస్టర్స్ హోమ్' వృద్ధాశ్రమాన్ని సంద ర్శించారు. నింటిగేల్ చిల్డ్రన్స్ హోమ్ సందర్శన సందర్భంగా, ఎ. శ్రీదేవి పిల్లలతో ముచ్చటించి వారి విద్య, ఆరోగ్యం, ఆహారం, వసతి, దైనందిన కార్యక లాపాలు సాధారణ సంక్షేమం గురించి అడిగి తెలుసు కున్నారు. పిల్లలకు సురక్షితమైన మరియు ఆహ్లాదక రమైన వాతావరణాన్ని కల్పించాలని, వారి విద్యాప రమైన మానసిక వికాసానికి అవసరమైన మద్దతును అందించాలని ఆమె యాజమాన్యానికి సూచించారు. పిల్లల హక్కులను పరిరక్షించడం మరియు వారికి ఎటువంటి అన్యాయం జరగకుండా చూడటం సంబంధిత అధికారుల బాధ్యత అని ఆమె నొక్కి చెప్పారు. ఆ తర్వాత, ఆమె ముషీరాబాద్‌లోని 'సిస్టర్స్ హోమ్' వృద్ధాశ్రమాన్ని సందర్శించి, అక్కడ నివసిస్తున్న వృద్ధులతో మాట్లాడారు. వారి ఆరోగ్యం, ఆహారం, వసతి, వైద్య సదుపాయాలు మరియు ఇతర అవసరాల గురించి ఆమె ఆరా తీశారు. వృద్ధులకు గౌరవప్రదమైన జీవనాన్ని కల్పించడం, వారి ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం పరిశుభ్రమైన వాతావరణంలో వారు సురక్షితంగా జీవించేలా చూడటం యొక్క ప్రాముఖ్యతను ఆమె వివరించారు. బాలల హక్కులు, వృద్ధుల సంక్షేమం, భరణం (maintenance) మరియు ఇతర న్యాయపరమైన అంశా లకు సంబంధించి అర్హులైన వ్యక్తులకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉంటుందని తెలియ జేశారు. సమాజంలోని బలహీన వర్గాలకు న్యాయం చేకూర్చేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని నొక్కి చెప్పారు.ఈ కార్యక్రమంలో బాలల సంరక్షణ అధికారి శ్రీ విజయ భాస్కర్, బాలల సంక్షేమ కమిటీ (CWC) సభ్యులు, వృద్ధాశ్రమ ఇన్‌ఛార్జ్ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థకు చెందిన శ్రీ కేశవ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్శన ద్వారా, పిల్లలు మరియు వృద్ధుల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణ అవసరమైన న్యాయ సహాయం అందించడం పట్ల జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ



తన నిబద్ధతను చాటుకుంది.

వైద్య సేవలపై కలెక్టర్ సమీక్ష. లక్ష్యాల సాధనకు ప్రత్యేక దృష్టి సారించాలి కలెక్టర్ అనురాగ్ జయంతి

తెహెల్కా న్యూస్ భువనగిరి13-10-2026.

జిల్లాలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిం చడంతో పాటు,జాతీయ ఆరోగ్య కార్యక్ర మాల లక్ష్యాలను నిర్దేశిత సమ యంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ నుంచి వైద్యాధికారులతో వీడి యోకాన్ఫరెన్స్ నిర్వహించి, వైద్య ఆరోగ్య శాఖ పనితీరు,వివిధ ఆ రోగ్య కార్యక్రమాల అమలుపై నెలవారీ సమీక్ష నిర్వహిం చారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ.. జిల్లాలోని ప్రాథమిక ఆరో గ్య కేంద్రాల వారీగా వైద్య సేవ లు,గర్భిణుల నమోదు;ూచీజ పరీక్షలు, ప్రసవా నంతర సేవలు, పిల్లల ఆరోగ్య సంరక్షణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిం చాలని సూచించారు. అర్హులైన గర్భిణులందరికీ సకాలంలో వైద్య పరీక్షలు అందేలా చూడాల ని,హైరిస్క్ గర్భిణులను గుర్తించి నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఆరోగ్య కార్యక్రమాల పురోగతిపై ప్రతి వైద్యాధికారి తమ పరిధిలో ని ఆరోగ్య కేంద్రాల పనితీరును నిరంతరం



పర్యవేక్షిస్తూ,నిర్దేశిం చిన లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల అమలులో నిర్లక్ష్యం వహించకుండా,ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిం చేందుకు సమన్వ యంతో పని చేయాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మనోహర్ వివిధ ప్రాథమి క ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారు లు పాల్గొన్నారు.

ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డిని మ ర్యాదపూర్వకంగా కలిసిన ప్రభు త్వ విప్ బీర్ల అయిలయ్య

తెహెల్కా న్యూస్ భువనగిరి13-10-2026.

కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ సీఈసీ జ్ఞానేష్ కుమార్‌ను సస్పెం డ్ చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా రెండో రోజు ఢిల్లీలో నిర్వహించిన కార్య క్రమాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు.ఈ సంద ర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తె లంగాణరాష్ట్రంనుంచి ఢిల్లీకి వెళ్లి న కాంగ్రెస్ పార్టీ మంత్రులు,ఎమ్మె ల్యేలు,ఎమ్మెల్సీలు,ఎంపీలు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఏఐసీసీ,టీపీసీసీ పిలుపు మేరకు ఎన్నికల ప్రక్రియలో అక్రమాలు, ఓట్ల చోరీకి సంబంధించిన ఆరో పణలపై కాంగ్రెస్ పార్టీ నాయకు లు ఢిల్లీలో నిరసన కార్యక్రమా లు చేపట్టారు. ప్రజాస్వామ్యవిలు వలను పరిరక్షించాలని, ఎన్నికల వ్యవస్థలో పారదర్శకతను నిర్ధా రించాలని, ప్రతి పౌరుడి ఓటు హక్కుకు రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేశారు.ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వా సం నిలబెట్టేందుకు కేంద్ర ఎన్నిక ల సంఘం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని,ఓట్లచోరీ ఆరో



పణలపై తగిన చర్యలు తీసుకో వాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. ఈ నేపథ్యంలో సీఈసీ జ్ఞానేష్ కుమార్‌ను సస్పెండ్ చే యాలని డిమాండ్ చేస్తూ తమ నిరసనను కొనసాగించారు.ప్రజాస్వామ్య పరిరక్షణ,స్వేచ్ఛా యుతమైన మరియు పారదర్శక మైన ఎన్నికల నిర్వహణ లక్ష్యం గా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఈ నిర సన కార్యక్రమాల్లో బీర్ల అయిల య్య పాల్గొని పార్టీ నాయకులకు మద్దతు తెలిపారు.

కోలన్ హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు



కుత్బుల్లాపూర్ : అక్టోబర్ 13: తెహెల్కా న్యూస్

కుత్బుల్లాపూర్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 290వ డివిజన్, సుభాష్ నగర్‌కు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు బాచుపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, నియోజకవర్గ అభివృద్ధికి పార్టీ చేస్తున్న కృషికి ఆకర్షితులై పార్టీలో చేరినట్లు ఈ సందర్భంగా తెలిపారు.పార్టీలో చేరిన వారిలో ఎం.డి. నదీమ్, ఎం.డి. తమ్జీత్, ఎం.డి. రఫీక్, ఎం.డి. మునాఫ్, ఎం.డి. సమద్, ఎం.డి. షఫీ, ఎం.డి. ఉసాన్, ఎం.డి. ఇర్ఫాన్, ఎం.డి. ఆవేజ్, ఎం.డి. అజాస్ తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో 290వ డివిజన్ అధ్యక్షులు ద్వారంపూడి నాగిరెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మైనారిటీ చైర్మన్ అబ్దుల్ గఫ్ఫార్, వైస్ చైర్మన్ ఖైమ్ పాషా, సాయిబాబా నగర్ డివిజన్ మైనారిటీ అధ్యక్షులు ఎం.డి. యాసీమ్, ఎం.డి. జబ్బర్, షేక్ ఇర్ఫాన్, రవి, రాజు, ఎం.డి. కైఫ్ తదితర సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వీరారెడ్డి నరేందర్ రెడ్డి



కుత్బుల్లాపూర్ : అక్టోబర్ 13 : తెహెల్కా న్యూస్

కుత్బుల్లాపూర్ గార్డెన్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వేణుగోపాల్ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఈరోజు దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వీరారెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని ఆశీస్సులు పొందారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వీరారెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, దుర్గామాత దీవెనలతో ప్రజలందరూ సుఖశాంతులతో, అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

శరన్నవరాత్రి ఉత్సవాలలో అన్న పూర్ణాదేవి అవతారం

తెహెల్కా న్యూస్ భువనగిరి 13-10-2026.



శ్రీ సావర్కర్ కనకదుర్గాదేవి శర న్నవరాత్రి ఉత్సవ సమితి హైద రాబాద్ చౌరస్తా వద్ద మూడవ రోజు అమ్మవారి అవ తారంఅన్నపూర్ణాదేవి అవతారం లో పేద బ్రాహ్మణులచే అంగరంగ వైభవంగా అమ్మవారికి పూజా కా ర్యక్రమాలు నిర్వహించడం జరి గింది.మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని లలిత సహస్రనామాలు సామూహికంగా పారాయణం చేశారు వారికి శ్రీ కనకదుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవ సమితి నిర్వాహకులు రత్నపురం శ్రీశైలం బెండ శ్రీకాంత్ తాంబూలాలు అందించారు. వారు మాట్లాడు తూ.. ప్రతిరోజు జరిగే పూజా కా ర్యక్రమాలలో భువనగిరి పట్టణ ప్రజలందరూ బాగుండాలని చేసే ఈపూజా కార్యక్రమంలో మహిళ లు దీక్ష లో ఉండే భవాని మాతా లు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ప్రతిరోజు సాయంత్రం బతుకమ్మ ఆడేందుకు మహిళలు అందరూ పాల్గొనాలని ఏర్పాటు నిర్వహిం చడం జరిగింది.కావున అందరూ పాల్గొనాల్సిందిగా కోరుకుంటూ ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సి లర్ బెండ స్వరూప, ఆర్ఎస్ఎస్ నాయకులు బేతి కన్నయ్య,కాలే రు వినోద్ కుమార్ కాల్లేరు సందీ ప్ఫ్రా శ్రీధర్ నిర్వాహకులు కామె డీ భరత్ కాలియా,నాగరాజు శీలం శ్రీనాథ్,రత్నాపురం వివేక్ తునికి కళ్యాణ్,ఊస బన్నీరత్నా పురం మణికంఠ సందీప్ కాలే స్వాతి శ్రీలత షీలామిటో సన్నీ మహేశ్వరి సోమిగారి బాలు రద్దుపల్లి అభి తదితరులు పాల్గొ ని అమ్మవారి పూజా కార్యక్రమా లను నిర్వహించారు.

భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ చేతుల మీదుగా నూతన క్రాకర్స్ షాప్ ప్రారంభం

తెహెల్కా న్యూస్ భువనగిరి 13-10-2026.

భువనగిరి పట్టణంలో నూతనం గా ఏర్పాటు చేసిన భారీ టపాకా యల క్రాకర్స్ షాప్ ను మున్సిప ల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికు మార్ ప్రారంభిం చారు.ఈ సందర్భంగా వేద పండితుల మంత్రో చ్ఛారణల మధ్య కొబ్బరి కాయ కొట్టి,రిబ్బన్ కట్ చేసిషాప్ ను ప్రారంభి ంచారు. అనంతరం షాప్ యజ మానులకు శు భాకాం క్షలు తెలిపి, దసరా, దీపావళి పండుగకు అవసరమైన అన్ని రకాల నాణ్యమైన టపాకా యలు ప్రజలకు సరసమైన ధరల్లో అం దించాలని సూచించారు.ఈ కార్యక్ర మంలో స్థానిక కౌన్సిల ర్ బర్రె సంఘవి కరుణా కర్, సుధ గాని రాజు షాప్ కు సంబంధించి న కుటు ంబ సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరు లు పాల్గొన్నారు.




బంగారం ధరలు

manepally Jewellers Pvt. Ltd.
trusted legacy since 1890
MANEPALLY DIGITAL GOLD APP
Google play App Store
GOLD & SILVER RATES
24 kt ₹ 1,49,290 10gms
22 kt ₹ 1,36,850 10gms
SILVER ₹ 2,28,900 1kg
Contact: 6309 111299 | 99120 10888

గవర్నర్ కోటా ఎమ్మెల్సీ పదవిని వడ్డెర సామాజిక వర్గానికి కేటాయించాలి

-వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షుడు పిట్ల శ్రీధర్ డిమాండ్

హైదరాబాద్:అక్టోబర్ 13 తెహెల్కా న్యూస్ ;

తెలంగాణ రాష్ట్రంలో రాబోయే గవర్నర్ కోటా ఎమ్మెల్సీ నియామకాల్లో వడ్డెర సామాజిక వర్గానికి అవకాశం కల్పించాలని వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షుడు పిట్ల శ్రీధర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ మేరకు బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్ లో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో దాదాపు 25 లక్షల మందికి పైగా జనాభా కలిగిన వడ్డెర సామాజిక వర్గానికి తగిన రాజకీయ ప్రాతినిధ్యం లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య, ఉద్యోగ, ఆర్థిక రంగాల్లో వెనుకబడి ఉన్న తమ వర్గానికి ప్రభుత్వం తగిన అవకాశాలు కల్పించాలని కోరారు. ప్రభుత్వ లెక్కల్లో వడ్డెర సామాజిక వర్గం జనాభా తక్కువగాన మోదవు తోందని ఆయన పేర్కొన్నారు. అన్ని రంగాల్లో వెనుక బాటుతనాన్ని ఎదుర్కొంటున్న వడ్డెరలకు రాజకీ



యంగా సముచిత స్థానం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నేపథ్యంలో రాబోయే గవర్నర్ కోటా ఎమ్మెల్సీ నియామకాల్లో వడ్డెర సామాజిక వర్గానికి ఎమ్మెల్సీ పదవిని కేటాయించి, తమ వర్గానికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్ర మంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వల్లెపు శివకుమార్, గౌరవ అధ్యక్షులు రూపాన్ని లోకనాథం, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు బోధస్ రవి, గ్రేటర్ హైదరాబాద్ మహిళా అధ్యక్షురాలు మక్కల ధనలక్ష్మి, పిట్ల గోపాల్ పాల్గొన్నారు.

పోలీస్ సిబ్బంది ఐక్యత,ఆత్మీయ అనుబంధానికి ప్రతీకగా 'బడా ఖానా' కార్యక్రమం



తెహెల్కా న్యూస్ భువనగిరి13-10-2026.

యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ ఆధ్వ ర్యంలో సోమవారం సాయి కన్వె న్షన్ హాల్‌లో 'బడా ఖానా' కార్య క్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికా రులు,సిబ్బంది తమ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో ఆనందంగా గడిపారు.విధి నిర్వహణలో నిరంతరం శ్ర మించే పోలీస్ సిబ్బందికి మానసి క ఉల్లాసం కల్పించడం,కుటుం బాలతో ఆహ్లాదకరమైన సమ యాన్ని గడిపే అవకాశం కల్పించ డం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దే శమని ఎస్పీ తెలిపారు.పోలీస్ శాఖలో ప్రతి ఒక్కరూ ప రస్పర గౌరవం, నమ్మకం,సహకా రంతో పనిచేయాలని,పని ప్రదేశా ల్లో ఆరోగ్యకరమైన సంబంధాల ను కొనసాగించాలని ఎస్పీ సూచించారు.సమర్థవంతమైన కమ్యూనికేష న్,పరస్పర సహకారం,సమన్వ యం పోలీస్ శాఖ పనితీరును మరింత మెరుగుపరుస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం పోలీస్ అధికారు లు,సిబ్బంది మధ్య ఐక్యతను, స్నేహభావాన్ని,ఆత్మీయ అను బంధాలను మరింత బలోపేతం చేసింది.

నేషనల్ హెల్త్ మిషన్ (NHM) సిబ్బంది ధర్నాకు బీజేపీ పూర్తి మద్దతు. వూట్కూరి అశోక్ గౌడ్

తెహెల్కా న్యూస్ భువనగిరి 13-10-2026.

నేషనల్ హెల్త్ మిషన్ చీనవీ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్,అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు తమ న్యా యమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన ధర్నాకు భారతీయ జన తా పార్టీ పూర్తి మద్దతు ప్రకటి స్తోందని బీజేపీ యాదాద్రి భువన గిరి జిల్లా అధ్యక్షులు వూట్కూరి అశోక్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం భువనగిరిలో ఎన్ హెచ్ఎం సిబ్బంది చేపట్టిన ఆందో ళన కార్యక్రమానికి ఆయన హాజ రై సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా వూ ట్కూరి అశో క్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్య సంరక్షణలో,ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందించడంలో ఎన్‌హెచ్ఎం సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నా రని కొనియాడారు. ఉద్యోగ భద్రత కల్పించాలి ఎన్నో ఏళ్లుగా కనీస వేతనాలతో,ఉద్యో గ భద్రత లేకుండా పనిచేస్తున్న ఎన్‌హెచ్ఎం సిబ్బందిని ప్రభు త్వం తక్షణమే క్రమబద్ధీకరించా లని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం సుదీర్ఘ కాలంగా సేవలు అందిస్తు న్న కాంట్రాక్ట్, అవుట్‌సో ర్సింగ్ ఉ ద్యోగులకుసమాన పనికి సమాన వేతనం



సూత్రాన్ని అమలు చే యాలన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వీడాలి వైద్య ఆరోగ్య శాఖలో కీలకమైన సి బ్బంది రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేస్తున్నా ప్రభుత్వం నిమ్మకు నీరె త్తినట్లు వ్యవహరించడం సరికా దని విమర్శిం చారు.ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల సమస్య లుపరిష్కా రమయ్యే వరకు,వారి హక్కుల సాధన కోసం భారతీ య జనతా పార్టీ అండగా ఉండి పోరాడుతుందని వూట్కూరి అశోక్ గౌడ్ స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా పట్టువిడు పులతో వ్యవహరించకుండా తక్ష ణమే సిబ్బందితో చర్చలు జరిపి, వారి డిమాండ్లను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో భారతీయ జన తా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశో క్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద మహేందర్ పట్టణ అధ్యక్షు లు రత్నపురం బలరాం జిల్లా మీడియా కన్వీనర్ ఆకుతోడ రామకృష్ణ కార్యాలయ కార్యద ర్శి మంగు నరసింహారావు పట్ట ణ ప్రధాన కార్యదర్శి రాళ్ల బండి కృష్ణ చారి సోషల్ మీడియా కన్వీ నర్ ఉదయ్ కుమార్ అవుట్ సో ర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

వానాకాలం సీజన్‌లో భారీ పంట నష్టం రూ.20 వేల కోట్లు నష్టమన్న అగ్రి యూనివర్సిటీ

-రైతన్నకు గడ్డు కాలం..



తెహెల్కా న్యూస్

జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ సంచలన అంచనా..ఈ వానాకాలం సీజన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా రూ.20 వేల కోట్ల వరకు పంట నష్టం జరిగినట్లు అంచనా వేసింది..సాగు విస్తీర్ణం కూడా భారీగా తగ్గుదల..గతంతో పోలిస్తే ఈ సారి సాగు విస్తీర్ణం 25% నుండి 30% వరకు తగ్గినట్లు యూనివర్సిటీ వెల్లడించింది..వర్షాభావం, తెగుళ్ల దాడి, వాతావరణ మార్పులే ప్రధాన కారణాలుగా తెలుస్తోంది..రైతులను ఆదుకోవాలని రైతు సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి..

సాయి నగర్ లో ఘనంగా అన్నపూర్ణాదేవి పూజలు

కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ అక్టోబర్ 13

కూకట్పల్లి అల్విన్ కాళీ సాయి నగర్ లోని సాయిబాబా మందిరంలో నెలకొల్పినటువంటి అమ్మవారు మంగళవారం రోజు అన్నపూర్ణాదేవి అవతారంలో దర్శనమిచ్చినారు భక్తులు భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన మరియు ఇతర పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరిగింది. అనంతరం 50 మందికి అన్న సమారాధన కార్యక్రమం అన్నపూర్ణాదేవి మండపం వద్ద సురభి రమేష్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు.



జిల్లా గ్రంథాలయ సంస్థ సర్వస భ్య సమావేశం

తెహెల్కా న్యూస్ భువనగిరి13-10-2026.

యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంథా లయ సంస్థ అధ్యక్షులు ఎండి అవెస్ఊర్ రెహమాన్ చిస్తీ అధ్య క్షతన జిల్లా గ్రంథాలయ సంస్థ సర్వసభ్య సమావేశం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి,జిల్లా పంచాయతీ అధికారి,జిల్లా గ్రంథాల య సంస్థ కార్యదర్శి ఎస్.వంశీకృష్ణపాల్గొని పలు కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.సమావేశంలో ఆమోది ంచిన ము ఖ్యమైన అంశాలు 2026-27ఆర్థి క సంవ త్సర బడ్జెట్ జిల్లా గ్రంథా లయ సంస్థ అభివృద్ధికై రూపొం దించిన 2026-27 వార్షిక బడ్జెట్ కు సర్వసభ్య సమావేశం ఏకగ్రీ వంగా ఆమోదం తెలిపింది. పాఠశా లల్లో గ్రంథాలయాలు విద్యార్థులలో పఠనాబి ,లాషను పెంచేందుకు జిల్లాలోని 18 పాఠ శాలల్లో నూతనంగా గ్రంథాలయా లను ఏర్పాటు చేయాలని నిర్ణ యించారు. వలిగొండ శాఖా గ్రంథాలయానికి సంబం ధించి నూతన భవనాన్ని ఏర్పాటు చేయడానికి ఆమోదం తెలిపారు. నేటిసాంకేతిక పరిజ్ఞానానికి అను గుణంగాజిల్లా కేంద్ర గ్రంథాలయా న్ని సంపూర్ణంగా డిజిటలైజేషన్ చేయాలని తీర్మానించారు. తుర్కపల్లిలో గ్రంథాలయానికి సంబం ధించి రిజిస్టర్ అయిన భూమికి రక్షణగా చుట్టూ సరిహ ద్దులు ఫెన్సింగ్ ఏర్పాటు చేయా లని నిర్ణయించారు. గ్రంథాలయా లైన పోచంపల్లి,రాజ పేట,నారా యణపురం, రామన్నపేట, ఆలేరు గ్రంథాలయాల్లో మరుగుదొడ్ల ఏర్పాటుకు ఆమోదం తెలిపారు. వర్ణశోభితంగా, ఆకర్షణీ యంగా మార్చేందుకు అవసరం ఉన్న శాఖా గ్రంథాల యాలకు పెయిం టింగ్ పనులు చేపట్టాలని నిర్ణ యించారు. గ్రంథాలయాల్లో పేరు కుపోయిన పాత దినప త్రికలు, వారపత్రికలను నిబంధనల ప్రకా రం వేలం వేయడానికి ఆమోదం తెలిపారు. ఈసందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థచైర్మన్ ఆవెస్ ఊర్ రెహమా న్ చిస్తీ మాట్లాడుతూ... పాఠకులు,విద్యార్థులు మరియు నిరు ద్యోగ యువతకు మెరుగైన సేవలందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ సమావే శంలో ఆమో దించిన అన్ని అభివృద్ధి పనులను,సంక్షేమ కా ర్యక్రమా లను నిర్ణీత సమయం లోగా పూర్తి చేస్తామని హామీ



ఇచ్చారు.గ్రంథాలయాల అభివృ ద్ధికి పాలకవర్గం, అధికారులు స మన్వయంతో ముందుకు వెళ్తా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, గ్రంథాలయ సిబ్బం ది తదితరులు పాల్గొన్నారు.

గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు పరిశీలకురాలిగా ఎంపీ కడియం కావ్య నియామకం

(జనగామ అక్టోబర్ 13 తెహెల్కా న్యూస్ ప్రతినిధి సాగర్)



నల్గొండ - వరంగల్ - ఖమ్మం నియోజకవర్గం నుంచి తెలంగాణ శాసనమండలికి (గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ) జరగనున్న ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల నమోదు ప్రక్రియను పర్యవేక్షించేందుకు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యను పరిశీలకులుగా నియమిస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేసారు.

నిమ్మ తోటలపై సమగ్ర యాజమాన్య పద్ధతులపై రైతులకు శిక్షణ



నడిగూడెం ,అక్టోబర్ 13 తెహెల్కా న్యూస్

నడిగూడెం మండలం, చెన్నకేశవపురం గ్రామంలో రైతు తంగెళ్ల చంద్రయ్య నిమ్మ తోటలో సిరి ఫౌండేషన్, కృషి విజ్ఞాన కేంద్రం (KVK), గడ్డిపల్లి, ఉద్యాన శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిమ్మ తోటలపై సమగ్ర యాజమాన్య పద్ధతులపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ గోసుల రాజేష్ అధ్యక్షత వహించగా, జిల్లా ఉద్యాన శాఖాధికారి టీ. నాగయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మండల వ్యవసాయ అధికారి మల్సూర్, ఉద్యాన శాఖ అధికారి శ్రీమతి అనిత, ఉద్యాన విస్తరణ అధికారి అనిల్, సిరిఫౌండేషన్ ప్రతినిధి శ్రీ ఎం. గోపి, కేవీకే శాస్త్రవేత్తలు సీహెచ్. నరేష్, ఎ. కిరణ్, రైతులు శ్రీ అర్జున్ రావు, శ్రీ మేకల గోవర్ధన్, మేకల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

జనగామ మున్సిపాలిటీలో పాడైపోయిన మాంసం సీజ్

జనగామ మున్సిపల్ కమిషనర్ సిహెచ్ రాజశేఖర్ రెడ్డి

(జనగామ అక్టోబర్ 13 తెహెల్కా న్యూస్ ప్రతినిసాగర్)



జనగామ మున్సిపాలిటీ పరిధిలో ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా అధికారులు తనిఖీలు నిర్వహించి, పాడైపోయిన మాంసాన్ని గుర్తించి సీజ్ చేశారు. ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే అవకాశం ఉన్న మాంసాన్ని విక్రయించకుండా తగిన చర్యలు చేపట్టారు. సీజ్ చేసిన పాడైపోయిన మాంసాన్ని నిబంధనల ప్రకారం పారవేయడంలో భాగంగా, సంబంధిత అధికారుల పర్యవేక్షణలో గుంతలో పాతిపెట్టడం జరిగింది. ప్రజలకు కలుషితమైన, నాణ్యత లేని మాంసం విక్రయిం చకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం ద్వారా ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు మున్సిపాలిటీ చర్యలు చేపట్టింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్ రెడ్డి ప్రజలు మాంసం కొనుగోలు చేసే సమయంలో దాని తాజాదనం, నాణ్యతను పరిశీలించాలి. అపరిశుభ్ర వాతావరణంలో మాంసం విక్రయి ంచే దుకాణాలపై అప్ర మత్తంగా ఉండాలి పాడైపోయిన మాంసం విక్రయిస్తున్నట్లు గుర్తిస్తే వెంటనే మున్సిపల్ అధికారులకు సమాచారం అందించాలి. మాంసం విక్రయ దారులు తప్పనిసరిగా పరిశుభ్రత ప్రమా ణాలు పాటిస్తూ, ప్రజారోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి.ప్రజల ఆరోగ్యానికి భంగం కలిగించే విధంగా వ్యవహరించే వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుం టామని అధికారులు స్పష్టం చేశారు. ప్రజలు మున్సిపాలిటీకి సహకరించి, పరిశు భ్రమైన మరియు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కాపాడాలని కోరారు.

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో ఉత్తమ క్రీడా నైపుణ్యం ప్రదర్శించాలి - టీపీసీసీ అధికార ప్రతినిధి, అడహక్ కమిటీ కన్వీనర్ డా. సత్యం శ్రీరంగం.



కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ అక్టోబర్ 13

తెలంగాణ రాష్ట్ర త్రోబాల్ అసోసియేషన్ అడహక్ కమిటీ ఆధ్వర్యంలో కోల్‌కతాలో 2026 అక్టోబర్ 31వ తేదీ నుండి నవంబర్ 1వ తేదీ వరకు నిర్వహించనున్న సబ్ జూనియర్ త్రోబాల్ టోర్నమెంట్‌లో తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించేందుకు ఉత్తమ క్రీడాకారులను ఎంపిక చేయడానికి ఎంపిక పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ ఎంపిక పోటీల ద్వారా ప్రతిభ ఆధారంగా 15 మంది బాలురు మరియు 15 మంది బాలికలను ఎంపిక చేయడం జరిగింది అని అన్నారు. టీపీసీసీ అధికార ప్రతినిధి, అడహక్ కమిటీ కన్వీనర్ డా. సత్యం శ్రీరంగం అధ్యక్షతన వారి కార్యాలయంలో ఎంపిక ప్రక్రియకు సంబంధించి ఈ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి అడహాక్ కమిటీ సభ్యులైన శ్రీమతి చిత్రా షెనాయ్, కృష్ణ రాజ్‌పుత్, భాస్కర్ రెడ్డి హాజరై సమావేశంలో చర్చించిన అనంతరం, క్రీడాకారుల ఎంపిక ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని తెలిపారు.

మున్నూరు కాపు కులానికి సేవకుడిగా పనిచేస్తా

-మున్నూరు కాపు సంఘం పటేల్స్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కొండ దేవన్న

-మున్నూరు కాపు కార్పొరేషన్ కు రూ. 1000 కోట్లు కేటాయించాలి

-సమాజం అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తా

-సంఘం కుటుంబ సభ్యత్వ వెబ్‌సైట్ ఆవిష్కరణలో కొండ దేవయ్య పటేల్



(జనగామ అక్టోబర్ 13 తెహెల్కా న్యూస్ ప్రతినిధి సాగర్)

జనగామ జిల్లా ఇంచార్జి వీరమల్ల రాజు పటేల్ అధ్యక్షతన జనగామ జిల్లా కేంద్రం లో గాయత్రి గార్డెన్స్ లో జరిగిన కార్యక్రమంలో కొండ దేవన్న మాట్లాడుతూ మున్నూరు కాపు కార్పొరేషన్‌కు ప్రభు త్వం రూ.1,000 కోట్లు కేటాయించి, ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధికి తోడ్పాటునందించాలని తెలంగాణ మున్నూరు కాపు పటేల్స్ సంఘం వ్యవ స్థాపక అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్ డిమాండ్ చేశారు. మున్నూరు కాపుల జనాభా, సభ్యుల వివరా లను కచ్చితంగా నమోదు చేసేందుకు రూపొందించిన కుటుంబ సభ్యత్వ వెబ్‌సైట్‌ను. తెలంగాణ మున్నూరు కాపు పటేల్స్ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కొండ దేవయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేవయ్య పటేల్ మాట్లాడుతూ. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ము న్నూరు కాపులంతా వెబ్‌సైట్ ద్వారా సభ్యత్వం నమోదు చేసుకోవాలని కోరారు. సభ్యత్వ నమోదుతో సంఘం జనాభా, కుటుంబాల వివరాలను సమగ్రంగా తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. రాజకీయ ప్రాతినిధ్యంతో పాటు ఉద్యోగ, ఉపాధి అవకా శాల్లోనూ మున్నూరు కాపులు వెనుకబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత తమకు న్యాయం జరుగుతుందని ఆశించినప్పటికీ ఆశించిన స్థాయిలో ప్రయోజనం కలగలేదన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే విధానాన్ని కొనసాగిస్తోందని విమర్శిం చారు. మున్నూరు కాపు కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రకటించినా తగిన నిధులు కేటాయిం చలేదని ఆరోపించారు. వెంటనే రూ.1,000 కోట్ల నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మున్నూరు కాపు కులానికి సేవకుడిగా పనిచేస్తా సమాజం అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తా మున్నూరు కాపు సమాజానికి సేవకుడిగా పనిచేస్తూ, వారి హక్కులు, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన తెలిపారు. సమాజంలోని ప్రతి కుటుంబాన్ని సంఘటితం చేసి, ఐక్యతతో ముందుకు తీసుకెళ్లడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. మున్నూరు కాపులు ఐక్యంగా హక్కులు సాధించుకోవాలి ప్రజాస్వా మ్యబద్ధంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి మున్నూరు కాపులంతా ఐక్యంగా ముందుకు సాగి తమ హక్కులను సాధించుకోవాలని, ప్రజాస్వా మ్యబద్ధంగా ఓటు హక్కును వినియోగించుకుని తమ భవిష్యత్‌ను నిర్ణయించుకోవాలని సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో.గౌరవ అధ్యక్షులు గైనని రాజన్న పటేల్ రాష్ట్ర యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ టి రాజ్ కుమార్ నగర అధ్యక్షులు కడారి శ్రీనివాస్ ప్రధానకార్యదర్శి నల్లగొండ నవీన్ కుమార్ కొడకండ్ల మండలం అధ్యక్షులు కడారి వెంకన్న జిల్లా గౌరవ సలహాదారులుగుజ్జుల శ్రీనివాస్ పూజారి ఎల్లయ్య మచ్చేటి శ్రీధర్ చందా మనోహర్ జంగా శ్రీనివాస్ కొత్తం శ్రీను రాగం కొమురెల్లి సుతారి శ్రీనివాస్ మారేపల్లి అంజయ్య వీరమ్మల బాబు రావు తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రుల్లో అక్రమ వసూళ్లు!

-గ్రేటర్‌లో పడకల సామర్థ్యాన్ని బట్టి లంచాల వసూలు..

-రూ.5 లక్షల నుంచి డిమాండ్

-క్లినిక్‌లు, డయాగ్నోస్టిక్ కేంద్రాల అనుమతుల్లోనూ అక్రమాలు

-అనుమతులు లేని కేంద్రాలు వందలు.. పర్యవేక్షణ కరువు



తెహెల్కా న్యూస్ (అక్టోబర్ 13) హైదరాబాద్ :

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కొత్త ఆసుపత్రి ఏర్పాటు చేయాలన్నా, క్లినిక్ లేదా డయాగ్నోస్టిక్ కేంద్రం నిర్వహించాలన్నా అనుమతుల ప్రక్రియ కొందరు అధికారులకు కాసుల వర్షం కురిపిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆసుపత్రిలోని పడకల సంఖ్యను బట్టి లంచం మొత్తం నిర్ణయి స్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. చిన్న కేంద్రాల నుంచి పెద్ద ఆసుపత్రుల వరకు అనుమతులు, రెన్యువల్స్ పేరుతో రూ.లక్షల్లో వసూళ్లు జరుగు తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డీఎంహెచ్‌వో) లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన ఘటన ఈ వ్యవహారంపై మరోసారి చర్చకు దారితీసింది. ఓ ఫిజియోథెరపీ ఆసుపత్రికి అనుమతి ఇచ్చేందుకు రూ.లక్ష లంచం తీసుకుంటుండగా సదరు అధికారి ఏసీబీకి చిక్కారు. గతంలో మియాపూర్‌లోని ఓ ఆసుపత్రికి లైసెన్సు జారీ చేసే విషయంలోనూ భారీగా ముడుపులు చేతులు మారాయనే ఆరోపణలు ఉన్నాయి. కొత్త ఆసుపత్రి పడకల సామర్థ్యాన్ని బట్టి కనీసం రూ.5 లక్షల నుంచి అంతకంటే ఎక్కువ మొ త్తం చెల్లించుకోవాల్సి వస్తోందని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి.

-తనిఖీల పేరుతో ఒత్తిడి

హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల్లో ఆసుపత్రులు, నర్సింగ్‌హోంలు, డయాగ్నోస్టిక్ కేంద్రాలు, ఫిజియోథెరపీ సెంటర్లకు అనుమతులు మంజూరు చేయడం, వాటిని రెన్యువల్ చేయడంలో అక్రమాలు జరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. కొందరు సిబ్బంది తనిఖీల పేరుతో చిన్నపాటి లోపా లున్న కేంద్రాలను మూసివేయించి, ఆ తర్వాత యాజ మాన్యాలతో బేరసారాలకు దిగుతున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. డీఎంహెచ్‌వో పోస్టుల నియామ కాల్లోనూ పైరవీలు జరుగుతున్నాయనే ఆరోపణ లున్నాయి. చిలకలగూడలో ఇటీవల అనుమతులు లేని రెండు క్లినిక్‌లను టీఎంసీ అధికారులు మూసి వేశారు. అయితే రెండు రోజులకే అవి తిరిగి తెరుచు కోవడం అనుమానాలకు తావిస్తోంది. వైద్య ఆరోగ్య శాఖలోని కొందరి సహకారంతోనే వాటిని మళ్లీ ప్రారంభించారనే ఆరోపణలు ఉన్నాయి. గతంలో డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ (డీసీఏ) అధికారులు 185 క్లినిక్‌లను సీజ్ చేసినప్పటికీ జరిమానాలు విధించలేదనే విమర్శలూ ఉన్నాయి.

-రిజిస్ట్రేషన్లు అంతంతమాత్రమే

నగరంలో వందల సంఖ్యలో డయాగ్నోస్టిక్ కేంద్రాలు పనిచేస్తుండగా, వైద్య ఆరోగ్యశాఖ వద్ద కేవలం 50 కేంద్రాలే అనుమతులు పొందినట్లు గణాంకాలు సూచిస్తున్నాయి. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వద్ద 925 క్లినిక్‌లు మాత్రమే రిజిస్ట్రేషన్ చేసుకున్నాయి. మరో వైపు వందల సంఖ్యలో ఫిజియోథెరపీ కేంద్రాలు కొనసాగుతుండగా, వాటిలో కేవలం 45 కేంద్రాలకే అనుమతులు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ పరిస్థితి అను మతుల జారీ, క్షేత్రస్థాయి తనిఖీలు, నిరంతర పర్యవేక్షణపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.

-నిబంధనలు ఉన్నా.. అమలు ఏదీ?

ఆసుపత్రులు, క్లినిక్‌లు, నర్సింగ్‌హోంల నిర్వహణకు సంబంధిత చట్టాలు, నిబంధనల ప్రకారం అర్హతలు, రిజిస్ట్రేషన్, అనుమతులు తప్పనిసరి. క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం వర్తించే సంస్థలు దాని నిబం ధనలను పాటించాల్సి ఉంటుంది. ప్రతి ఐదేళ్లకోసారి రెన్యువల్ చేయాల్సిన రిజిస్ట్రేషన్ల విషయంలోనూ నిర్లక్ష్యం కనిపిస్తోందనే ఆరోపణలున్నాయి. అర్హతలు, అవసరమైన సదుపాయాలు ఉన్నాయా లేదా అన్నది పరిశీలించకుండా డబ్బులు తీసుకొని అనుమతులు మంజూరు చేస్తున్నారనే ఆరోపణలు వైద్య రంగంలో ఆందోళన కలిగిస్తున్నాయి. అనుమతులు లేని కేం ద్రాలపై చర్యలు తీసుకోవడంతోపాటు, లైసెన్సుల జారీ నుంచి రెన్యువల్ వరకు పారదర్శక విధానం అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారు. అక్రమ వసూళ్ల ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకుంటేనే ఈ వ్యవహారానికి అడ్డుకట్ట పడే అవకాశం ఉంది.

బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతీక: మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది

తెహెల్కా న్యూస్ అక్టోబర్ 13,సూర్యాపేట:



బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదా యాలకు ప్రతీక అని మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. బతుకమ్మ ఉత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ ఆటపాటల కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బతుకమ్మ పండుగ మహిళల ఐక్యతకు, ఆత్మీయతకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. తరతరాలుగా వస్తున్న తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో బతుకమ్మ పండుగ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధించే ఈ పండుగ ప్రతి ఒక్కరిలో ఆనందాన్ని నింపుతుందని తెలిపారు.మహిళలందరూ కుటుంబ సభ్యులతో కలిసి బతుకమ్మ పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే పండుగలను కాపాడుకుంటూ, మన సంప్రదాయాల గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పాలని పిలుపు నిచ్చారు. మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సి.ఎచ్. హన్మంత రెడ్డి,మహిళా కౌన్సిలర్లు, మున్సిపల్ ఉద్యో గులు, మెప్మా ఆర్‌పీలు పాల్గొని బతుకమ్మ ఆటపాట లతో సందడి చేశారు.



బిజినెస్

పండుగ సీజన్‌లో సరికొత్త టీవీఎస్ 'రేడియన్' వచ్చేసింది.. ధర, ఫీచర్ల వివరాలు ఇవే!



ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ టీవీఎస్ మోటార్, పండుగ సీజన్‌ను లక్ష్యంగా చేసుకుని తన కమ్యూటర్ మోటార్‌సైకిల్ 'రేడియన్' కొత్త వెర్షన్‌ను మార్కెట్లోకి విడుదల చేసింది. 2026 మోడల్‌గా వస్తున్న ఈ బైక్‌ను ఆల్-ఎల్ఈడీ లైటింగ్, సరికొత్త గ్రాఫిక్స్, ఆకర్షణీయమైన రంగులతో అప్‌డేట్ చేసింది. పండుగ సమయాల్లో సాధారణంగా వాహన విక్రయాలు పెరుగుతాయి. ఈ నేపథ్యంలో, కొత్త ఫీచర్లతో వినియోగ దారులను ఆకట్టుకునేందుకు టీవీఎస్ ఈ అప్‌డేటెడ్ మోడల్‌ను తీసు కొచ్చింది. ఈ బైక్ ప్రారంభ ఎక్స్-షోరూమ్ ధర రూ. 67,100గా నిర్ణయించింది. వేరియంట్లు.. ధరల వివరాలు టీవీఎస్ రేడియన్ 2026 మూడు వేరియంట్లలో లభ్యమవుతుంది. అవి: బేస్, డిజి-డ్రమ్, డిజి-డిస్క్. ధరల విషయానికొస్తే, పాత మోడల్‌తో పోలిస్తే బేస్ వేరియంట్ ధర రూ. 1,250 పెరిగింది. మరోవైపు, టాప్-స్పెక్ డిజి-డిస్క్ వేరియంట్ ధర ఏకంగా రూ. 7,500 తగ్గడం గమనార్హం.2026 రేడియన్‌లో ప్రధానంగా చెప్పుకోవాల్సిన మార్పు ఆల్-ఎల్ఈడీ లైటింగ్ సిస్టమ్. కొత్త హెడ్‌ల్యాంప్, సిగ్నేచర్ డేటైమ్ రన్నింగ్ లైట్ (డీఆర్ఎల్), ఎల్ఈడీ టెయిల్-ల్యాంప్, రెండు వైపులా ఎల్ఈడీ టర్న్ ఇండికేటర్లను అన్ని వేరియంట్లలోనూ స్టాండర్డ్‌గా అందిస్తున్నారు. టాప్ వేరియంట్ అయిన డిజి-డిస్క్‌లో మాత్రమే ఫ్రంట్ డిస్క్ బ్రేక్ సదుపాయం ఉంది.

ఎయిర్‌టెల్ నుంచి కొత్త ప్లాన్.. రూ. 348 రీఛార్జ్‌తో ఏడాది పాటు అడోబ్ ఎక్స్‌ప్రెస్ ఉచితం

ప్రముఖ టెలికాం సంస్థ భారతీ ఎయిర్‌టెల్ తన ప్రీపెయిడ్ వినియోగదారుల కోసం ఒక ఆసక్తికరమైన కొత్త ప్లాన్‌ను మార్కెట్లోకి విడుదల చేసింది. కంటెంట్ క్రియేటర్లు, విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని రూ. 348 ధరతో ఈ ప్లాన్‌ను ప్రవేశ పెట్టింది. దీనిలో భాగంగా సుమారు రూ. 4,000 విలువైన అడోబ్ ఎక్స్‌ప్రెస్ ప్రీమియం సబ్‌స్క్రిప్షన్‌ను ఏడాది పాటు ఉచితంగా అందిస్తుండటం ప్రధాన ఆకర్షణగా నిలుస్తోంది.ఈ ప్లాన్ వివరాల్లోకి వెళితే, దీని వ్యాలిడిటీ 28 రోజులు. వినియోగదారులకు రోజూ 2 జీబీ 4జీ డేటా, అపరిమిత వాయిస్ కాల్స్, రోజుకు 100 ఎస్సెమ్మెస్‌లు లభిస్తాయి. వీటితో పాటు స్పామ్ కాల్ అలర్ట్స్, ఫ్రాడ్ లింక్స్ నుంచి రక్షణ, 30 రోజుల పాటు ఉచిత హలోట్యూన్స్ వంటి అదనపు ప్రయో జనాలు కూడా ఉన్నాయి.

-రూపాయి తేడాతో మరో ప్లాన్.. ఏది బెటర్?

కేవలం ఒక్క రూపాయి వ్యత్యాసంతో ఎయిర్‌టెల్ పోర్ట్‌ఫోలియోలో ఇప్పటికే రూ. 349 ప్లాన్ అందుబాటులో ఉంది. అయితే, ఈ రెండు ప్లాన్‌ల ప్రయోజనాల మధ్య గణనీయమైన తేడాలున్నాయి. రూ. 349 ప్లాన్‌తో వినియోగదారులు అపరిమిత 5జి డేటాను పొందుతారు. దీనితో పాటు అడోబ్ ఎక్స్‌ప్రెస్ ప్రీమియం, యాపిల్ మ్యూజిక్ సబ్‌స్క్రిప్షన్‌లు ఆరు నెలల పాటు ఉచితంగా లభిస్తాయి. ఈ రెండు ప్లాన్‌లను పరిశీలిస్తే, 4జీ స్మార్ట్‌ఫోన్ వాడుతున్న వారికి లేదా ఇంకా 5జీ నెట్‌వర్క్ అందుబాటులో లేని ప్రాంతాల్లోని వారికి రూ. 348 ప్లాన్ అనువుగా ఉంటుంది.

ఫ్లిప్‌కార్ట్ సేల్‌లో 'ఐఫోన్ 17 ప్రో'పై భారీ డీల్.. లక్షన్నర ఫోన్ రూ. 59,000 లోపే!



ప్రముఖ ఈ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ నిర్వహిస్తున్న బిగ్ బిలియన్ డేస్ సేల్ 2026 జోరుగా కొనసాగుతోంది. స్మార్ట్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, గృహో పకరణాలపై భారీ ఆఫర్లు అందుబాటులో ఉన్నాయి. ముఖ్యంగా ప్రీమియం స్మార్ట్‌ఫోన్ కొనుగోలు చేయాల నుకునే వారికి ఇది సరైన సమయం. గత ఏడాది ఫ్లాగ్‌షిప్ మోడల్ అయిన యాపిల్ 'ఐఫోన్ 17 ప్రో'పై ఊహించని డిస్కౌంట్‌ను ఫ్లిప్‌కార్ట్ ప్రకటించింది. సరైన ఆఫర్లను వినియోగించుకుంటే ఈ ఫోన్‌ను దాదాపు సగం ధరకే సొంతం చేసుకోవచ్చు.

-అసలు ధర ఎంత?.. ఆఫర్లేంటి?

ప్రస్తుతం ఫ్లిప్‌కార్ట్‌లో ఐఫోన్ 17 ప్రో 256+దీ డీప్ బ్లూ వేరియంట్ ధర రూ. 1,34,900గా లిస్ట్ చేయబడింది. దీనిపై ఫ్లిప్‌కార్ట్ యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డు ఉన్నవారికి రూ. 4,500 తక్షణ డిస్కౌం ట్ లభిస్తుంది. ఇతర అర్హత కలిగిన యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డులపై రూ. 4,000 తగ్గింపు పొందవచ్చు. వీటికి అదనంగా యాపిల్ ప్రమోషనల్ కూపన్ కింద మరో రూ. 1,000 డిస్కౌంట్ అందుబాటులో ఉంది. ఈ ఆఫర్లను మరింత ఆకర్షణీయంగా మార్చేది ఎక్స్‌ఛేంజ్ ఆఫర్. మీ పాత స్మార్ట్‌ఫోన్‌ను ఎక్స్‌ఛేంజ్ చేయడం ద్వారా గరిష్ఠంగా రూ. 71,650 వరకు తగ్గింపు పొందే అవకాశం ఉంది. ఈ విలువ మీ పాత ఫోన్ మోడల్, దాని కండిషన్‌పై ఆధారపడి ఉంటుంది. ఒకవేళ మీరు అన్ని బ్యాంక్ ఆఫర్లు, కూపన్ డిస్కౌంట్, గరిష్ఠ ఎక్స్‌ఛేంజ్ విలువను పొంద గలిగితే, ఐఫోన్ 17 ప్రోను కేవలం రూ. 58,750కే కొనుగోలు చేయవచ్చు. అయితే, ఎక్స్‌ఛేంజ్ విలువ అందరికీ ఒకేలా ఉండదని, బ్యాంక్ ఆఫర్లకు కొన్ని నిబంధనలు వర్తిస్తాయని గుర్తుంచు కోవాలి.

-గత ఏడాది మోడల్ అయినా ఎందుకు కొనాలి?

ఐఫోన్ 17 ప్రో గత ఏడాది మోడల్ అయినప్పటికీ, ఫీచర్ల పరంగా ఇప్పటికీ అత్యుత్తమ పనితీరును కనబరుస్తుంది. ఈ ఫోన్‌లో 6.3-అంగుళాల సూపర్ రెటీనా డిస్‌ప్లే ఉంటుంది. ఇది 120ఒ అడాప్టివ్ రిఫ్రెష్ రేట్‌తో ప్రోమోషన్ టెక్నాలజీని సపోర్ట్ చేస్తుంది. దీనివల్ల గేమింగ్, వీడియో వీక్షణ అను భవం చాలా స్మూత్‌గా ఉంటుంది. అల్యూమినియం యూనిబాడీ డిజైన్, ముందు, వెనుక భాగంలో సెరామిక్ షీల్డ్ 2 ప్రొటెక్షన్‌తో ఇది ఎంతో ధృడంగా ఉంటుంది. ఈ ఫోన్ యాపిల్ ఏ19 ప్రో చిప్‌సెట్‌పై పనిచేస్తుంది. దీనిని 3అఎ టెక్నాలజీతో తయా రుచేశారు. అందువల్ల వేగం, బ్యాటరీ సామర్థ్యం అద్భుతంగా ఉంటాయి. ఫోటోగ్రఫీ విషయానికొస్తే, ఇందులో 48వీూ ఫ్యూజన్ ట్రిపుల్ కెమెరా సిస్టమ్ ఉంది. ఇందులో వైడ్, అల్ట్రా-వైడ్, టెలిఫోటో లెన్స్‌లు ఉన్నాయి. ఆప్టికల్ జూమ్ సపోర్ట్‌తో పాటు సెకనుకు 120 ఫ్రేమ్‌ల చొప్పున 4ఖ డాల్బీ విజన్ వీడియో రికార్డింగ్, ప్రోరెస్, యాపిల్ లాగ్ 2 వంటి ప్రొఫెషనల్ ఫీచర్లు కూడా ఉన్నాయి. ఫ్లాగ్‌షిప్ ఫీచర్లతో కూడిన ప్రీమియం ఐఫోన్‌ను తక్కువ ధరలో కోరుకునే వారికి ఈ డీల్ ఒక సువర్ణావకాశం.

స్పోర్ట్స్

జైలు నుంచి వచ్చాక శతకం.. మైదానంలోనే ఏడ్చేసిన బెంగాల్ క్రికెటర్!



తీవ్రమైన ఆరోపణలతో జైలుకు వెళ్లి, ఇటీవలే బెయిల్‌పై విడుదలైన బెంగాల్ వికెట్ కీపర్-బ్యాటర్ అభిషేక్ పోరెల్.. తిరిగి క్రికెట్ మైదానంలోకి అడుగుపెట్టి అద్భుత శతకంతో కదం తొక్కాడు. రంజీ ట్రోఫీలో భాగంగా ఢిల్లీతో జరుగుతున్న మ్యాచ్‌లో సెంచరీ పూర్తి చేసిన వెంటనే భావోద్వేగానికి లోనై కన్నీళ్లు పెట్టుకున్నాడు. మాటలతో కాకుండా తన ఆటతోనే సమాధానం చెప్పాలన్న తన పట్టుదలను ఈ సెంచరీతో చాటుకున్నాడు.కల్యాణి వేదికగా జరుగు తున్న ఈ సీజన్ తొలి మ్యాచ్‌లో బెంగాల్ తరఫున ఆడుతున్న 23 ఏళ్ల పోరెల్, రెండో రోజు ఆట ముగిసే సమయానికి 137 బంతుల్లో 114 పరుగులతో అజేయంగా నిలిచాడు. మరో ఎండ్‌లో సుదీప్ ఘరామి (122 నాటౌట్) కూడా శతకంతో రాణించడంతో వీరిద్దరి భాగస్వామ్యం జట్టుకు భారీ స్కోరు అందించింది. దీంతో తొలి ఇన్నింగ్స్‌లో ఢిల్లీని 240 పరుగులకు ఆలౌట్ చేసిన బెంగాల్, రెండో రోజు ఆట ముగిసేసరికి 3 వికెట్ల నష్టానికి 304 పరుగులు చేసి కీలక ఆధిక్యం సంపాదించింది. తన కెరీర్‌లో ఇది రెండో ఫస్ట్-క్లాస్ సెంచరీ. ఈ మైలురా యిని అందుకున్న వెంటనే పోరెల్ మోకాళ్లపై కూ ర్చొని కన్నీటిపర్యంతమయ్యాడు. ఆ తర్వాత తేరుకుని, బ్యాట్ పైకెత్తి అభివాదం చేశాడు. ఈ ఘటన మైదా నంలో ఉన్నవారిని కదిలించింది. ఆట అనంతరం పోరెల్ మాట్లాడుతూ.. ఆ భావోద్వేగం తనకు తెలియ కుండానే వచ్చేసిందని చెప్పాడు. మాటలతో కాకుండా తన ఆటతోనే సమాధానం చెప్పాలను కుంటున్నానని, ఈ సంబరం అందులో భాగమేనని వివరించాడు. ఈ కష్టకాలంలో తనకు మద్దతుగా నిలిచిన కోచ్ లక్ష్మీ రతన్ శు క్లాకు, ఇతరులకు కృతజ్ఞతలు తెలిపాడు. గత కొన్ని వారాలుగా పోరెల్ వ్యక్తిగత సమస్యలను ఎదుర్కొన్న విషయం తెలిసిందే. కర్ణాటకకు చెందిన ఓ మెడికల్ విద్యార్థిని పెళ్లి పేరుతో మోసం చేసి అత్యాచారం చేశాడని, బెదిరిం పులకు పాల్ప డ్డాడని ఆరోపించింది. ఈ ఫిర్యాదు మేరకు ఆగస్టు 11న పోలీసులు అతడిని అరెస్టు చేశారు. నెల రోజులకు పైగా జైలులో ఉన్న పోరెల్, సెప్టెంబర్‌లో చిన్నారా కోర్టు నుంచి బెయిల్ పొందాడు. అయితే, తనపై వచ్చిన ఆరోపణలను అతను ఖండించాడు. ఈ నేపథ్యంలోనే అతడిని రంజీ ట్రోఫీ ఆరంభ మ్యాచ్‌కు బెంగాల్ జట్టులోకి ఎంపిక చేశారు. ఈ విషయంపై స్పందించిన బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ (సీఏబీ), అతని వ్యక్తిగత, న్యాయ పరమైన విషయాలతో తమకు సంబంధం లేదని, ప్రస్తుతం జట్టు ఎంపికలో అతడిని పరిగణనలోకి తీసుకున్నామని స్పష్టం చేసింది.

రోహిత్, కోహ్లీ కాదు.. 2027 వరల్డ్ కప్ గెలవాలంటే టీమిండియాకు అదే కీలకం: కైఫ్




దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా దేశాల ఆతిథ్యంలో 2027లో జరగనున్న వన్డే ప్రపంచకప్‌పై భారత మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్ తన అభిప్రా యాలను పంచుకున్నాడు. గతంతో పోలిస్తే దక్షిణా ఫ్రికాలో పరిస్థితులు పూర్తిగా మారిపో యాయని, అక్కడ పిచ్‌లు ఇప్పుడు బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉన్నాయని విశ్లేషించాడు. ఈ నేపథ్య ంలో బ్యాటర్లు ఆధిపత్యం చెలాయించే అవకాశం ఉన్నందున, ఏ జట్టుకైతే పటిష్ఠమైన బౌలింగ్ దళం ఉంటుందో అదే విజేతగా నిలుస్తుందని జోస్యం చెప్పాడు. 'హిందుస్థాన్ స్పోర్ట్స్'తో మాట్లాడుతూ కైఫ్ ఈ వ్యాఖ్యలు చేశాడు. "దక్షిణాఫ్రికాలో ఇప్పుడు పరిస్థితులు చాలా మెరుగయ్యాయి. అక్కడ బ్యాటిం గ్‌కు అనుకూలించే పిచ్‌లు ఎక్కువగా ఉన్నాయి. కాబట్టి బౌలర్లు ఆధిపత్యం ప్రదర్శిస్తారని నేను అనుకోవడం లేదు. బ్యాటర్లే రాణిస్తారు. అందుకే, ఏ జట్టులో అత్యుత్తమ బౌలర్లు ఉంటారో, వారే విజయం సాధిస్తారు" అని కైఫ్ వివరించాడు. 2027 నాటికి విరాట్ కోహ్లీకి 39, రోహిత్ శర్మకు 40 ఏళ్లు రానున్న నేపథ్యంలో వారి భాగస్వామ్యంపై నెలకొన్న అనిశ్చితిపై కైఫ్ స్పందిం చాడు. "అందరి దృష్టి రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీల పైనే ఉంది. వారిద్దరూ బాగానే ఆడతారని నేను భావిస్తున్నా. కానీ, భారత్ ప్రపంచకప్ గెలవాలంటే బౌలింగ్, ఫీల్డింగ్ విభాగాలను కచ్చితంగా సరిదిద్దుకోవాలి. ఈ రెండు అంశాలే అత్యంత కీలకం" అని అన్నాడు.విదేశాల్లో ఒక్క ఆటగాడు మాత్రమే ప్రపంచకప్‌ను గెలిపించలేడని, జట్టుగా రాణించడం ముఖ్యమని కైఫ్ నొక్కిచెప్పాడు. "కోహ్లీ ప్రధాన ఆటగాడే అయినా, మిగిలిన వారు కూడా రాణిస్తేనే జట్టుకు సహాయం అందుతుంది" అని పేర్కొన్నాడు. దీనికి ఉదాహరణగా 2003 ప్రపం చకప్‌ను గుర్తుచేశాడు. ఆ టోర్నీలో సచిన్ టెండూ ల్కర్ 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్'గా నిలిచినప్పటికీ, జట్టు ఫైనల్‌కు చేరడంలో అందరి పాత్ర ఉందని తెలిపాడు. "సచిన్ మా ప్రధాన బ్యాటర్, కానీ యువరాజ్ సింగ్, రాహుల్ ద్రవిడ్, వీరేంద్ర సెహ్వాగ్ కీలక పరుగులు చేశారు. నేను న్యూజిలాండ్‌పై అజేయ అర్ధశతకం సాధించాను. బౌలింగ్‌లో ఆశిష్ నెహ్రా, జహీర్ ఖాన్, జవగళ్ శ్రీనాథ్ అద్భుతంగా రాణించారు. గంగూలీ కెప్టెన్సీ కూడా అమోఘం" అని కైఫ్ గుర్తుచేసుకున్నాడు. మెగా టోర్నీలోని రెండు సెమీ-ఫైనల్స్, ఫైనల్ మ్యాచ్‌లకు కేప్ టౌన్, సెంచూ రియన్, జోహన్నెస్‌బర్గ్ నగరాలు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. వచ్చే ఏడాది అక్టోబర్ 2న ఈ మెగా టోర్నీ ప్రారంభమై, నవంబర్ 21న ఫైనల్‌తో ముగియనుంది.

ఇటీవలే టీమిండియాలోకి ఎంట్రీ.. అప్పుడే కొత్త కారు కొన్న యువ పేసర్!



జమ్మూ కశ్మీర్‌కు చెందిన యువ పేసర్ అకిబ్ నబీ ఇటీవలే భారత జట్టులోకి అరంగేట్రం చేసిన సంగతి తెలిసిందే. తాజాగా అతడు ఓ కార్ల షోరూమ్‌లో కనిపించడం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. హ్యుందాయ్ మోడల్ కారులో అకిబ్ కూర్చుని ఉన్న వీడియో ఒకటి బయటకు రావడంతో అకిబ్ కొత్త వాహనం కొనుగోలు చేశారంటూ ఊహాగానాలు మొదలయ్యాయి. సెప్టెంబర్ 30న గువాహ టిలోని బర్సపరా స్టేడియంలో వెస్టిండీస్‌తో జరిగిన రెండో వన్డేలో అకిబ్ నబీ టీమిండియా తరఫున అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టాడు. కేఎల్ రాహుల్ చేతుల మీదుగా ఇండియా క్యాప్ అందుకున్నాడు. పర్వేజ్ రసూల్, ఉమ్రాన్ మాలిక్ తర్వాత భారత్‌కు ప్రాతినిధ్యం వహించిన మూడో జమ్మూ కశ్మీర్ క్రికెటర్‌గా నిలిచాడు. తన తొలి మ్యాచ్‌లో 8.4 ఓవర్లు బౌలింగ్ చేసి 84 పరుగులు ఇచ్చాడు. ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. ఈ సిరీస్‌ను భారత్ 2-1 తేడాతో గెలుచుకుంది. అయితే, 2025-26 రంజీ ట్రోఫీ సీజన్‌లో అకిబ్ అద్భు తంగా రాణించాడు. మొత్తం 60 వికెట్లు పడగొట్టి, జమ్మూ కశ్మీర్ జట్టు తొలిసారి రంజీ టైటిల్ గెలవడంలో కీలకపాత్ర పోషించాడు. ఈ ప్రదర్శనతోనే అతడు జాతీయ జట్టులో చోటు దక్కించుకున్నాడు. అంతకుముందు ఆగస్టులో శ్రీలంకతో జరిగిన టెస్ట్ సిరీస్‌కు ఎంపికైనా, తుది జట్టులో ఆడే అవకాశం రాలేదు. ప్రస్తుతం రాబోయే రంజీ ట్రోఫీ సన్నాహక శిబిరానికి ఎంపికైన అకిబ్, త్వరలో ఇండియా-ఏ తరఫున కూడా ఆడనున్నాడు.

రణ్‌బీర్ 'రామాయణ' నుంచి మరో సర్‌ప్రైజ్- జటాయువు పోస్టర్ వచ్చేసింది





రణ్‌బీర్ కపూర్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'రామాయణ: పార్ట్-1' నుంచి మరో ఆసక్తికర అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమాలో 'జటాయువు' పాత్రకు సంబంధించిన తొలి పోస్టర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ప్రముఖ నటుడు అనుపమ్ ఖేర్ ఈ పాత్రకు తన గొంతును అందించనున్నారు. 'ది వింగ్స్ ఆఫ్ ధర్మ' (ధర్మ రెక్కలు) పేరుతో విడుదలైన పోస్టర్‌లో జటాయువు తీక్షణమైన చూపులు ఆకట్టుకుంటున్నాయి. మరో దృశ్యంలో ఆ భారీ పక్షి రెక్కలు విప్పి కనిపిస్తోంది. ఈ పోస్టర్‌ను సోషల్ మీడియాలో పంచుకున్న చిత్రబృందం.. రావణుడు సీతను అపహరించినప్పుడు అతడిని ఎదిరించేందుకు జటాయువు చూపిన ధైర్యాన్ని గుర్తుచేసింది. విజయం కోసం కాకుండా ధర్మం కోసం పోరాడిన వీరుడిగా జటాయువును అభివర్ణించింది. సినిమా ప్రచారంలో భాగంగా ఇప్పటికే పలు పాత్రల పోస్టర్లను విడుదల చేయగా.. తాజాగా జటాయువు పోస్టర్‌ను పరిచయం చేసింది. నితేశ్ తివారీ దర్శకత్వంలో రెండు భాగాలుగా ఈ చిత్రం తెరకెక్కుతోంది. ఇందులో శ్రీరాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతగా సాయిపల్లవి, రావణుడిగా యశ్, హనుమంతుడిగా సన్నీ డియోల్, లక్ష్మణుడిగా రవిదూబే నటిస్తున్నారు. నమిత్ మల్హోత్రాకు చెందిన ప్రైమ్ ఫోకస్ స్టూడియోస్.. డీఎన్ఈజీ, యశ్ మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్‌తో కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. 'రామాయణం' తొలి భాగాన్ని 2026 నవంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయాలని చిత్రబృందం నిర్ణయించింది. రెండో భాగం 2027 దీపావళికి ప్రేక్షకుల ముందుకు రానుంది. హిందీతో పాటు తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లోనూ ఈ సినిమా విడుదల కానుంది. ఇటీవల ముంబైలో నిర్వహించిన ప్రచార కార్యక్రమానికి అంతర్జాతీయ యూట్యూబర్ మిస్టర్ బీస్ట్ హాజరయ్యారు. రణ్‌బీర్, సాయిపల్లవి, నిర్మాత నమిత్ మల్హోత్రా కూడా పాల్గొన్నారు. అయితే కార్యక్రమం సుమారు నాలుగు గంటలు ఆలస్యంగా ప్రారంభం కావడంతో మీడియా ప్రతినిధుల నుంచి విమర్శలు వచ్చాయి. ఇదిలా ఉండగా, శ్రీరాముడి పాత్ర కోసం రణ్‌బీర్ మాంసాహారం, మద్యానికి దూరంగా ఉన్నారంటూ వార్తలు ప్రచారంలోకి వచ్చాయి. అయితే ఈ మార్పులన్నీ ప్రత్యేకంగా సినిమా కోసమే చేశారనే విషయంపై స్పష్టత లేదు. ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకునే ప్రయత్నంలో భాగంగా శాకాహారాన్ని స్వీకరించడం, మద్యం, ధూమపానాన్ని మానేయడం గురించి రణ్‌బీర్ గతంలో మాట్లాడారు.

అప్పటివరకు నేను చాలా అందగత్తెనని అనుకున్నాను కానీ!: అనుష్క శర్మ

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ అనుష్క శర్మ తన కెరీర్ తొలినాళ్లలో ఎదురైన ఒక కఠినమైన అనుభవాన్ని పంచుకున్నారు. తన తొలి చిత్రం 'రబ్ నే బనా ది జోడీ' సమయంలో నిర్మాత, దర్శకుడు ఆదిత్య చోప్రా తనతో అన్న మాటలు తనను ఎంతగా ప్రభావితం చేశాయో 'కాఫీ విత్ కరణ్' షోలో వెల్లడించారు.ఈ సంఘటనను గుర్తుచేసుకుంటూ అనుష్క, "నేను ఆదిత్య చోప్రా ఆఫీసులో నాలుగో అంతస్తులో ఉన్నాను. ఆయన నాతో, 'వినండి, మీ ప్రతిభపై నాకు చాలా నమ్మకం ఉంది. మీరు మంచి నటి. కానీ మీరు చూడటానికి అంత అందంగా ఉండరు. అందుకే మీరు చాలా కష్టపడాలి. 'తానీ' పాత్రకు మిమ్మల్ని తీసుకుంటున్నాం' అని నిక్కచ్చిగా చెప్పారు" అని తెలిపారు.ఆ మాటలు విన్న తర్వాత తన స్పందన గురించి వివరిస్తూ, "ఆఫీసు నుంచి బయటకు వచ్చేటప్పుడు నేను చాలా మామూలుగానే ఉన్నాను. ఆయనకు 'థాంక్యూ' చెప్పి వచ్చేశాను. కానీ కారులో వెళ్తుండగా నాకే తెలియకుండా ఏడుపు వచ్చేసింది. కారు ఆపి మరీ ఏడ్చాను. ఆ సమయంలో మా అమ్మానాన్న ఊళ్లో లేరు. మా అమ్మకు ఫోన్ చేసి, 'ఇలా జరిగిందని నమ్మలేకపోతున్నాను' అని చెప్పాను" అని అనుష్క ఆనాటి బాధను పంచుకున్నారు. ఆదిత్య చోప్రాను కలవక ముందు, తనను తాను చాలా అందగత్తెనని అనుకునేదాన్నని ఆమె అంగీకరించారు. "షూటింగ్ సమయంలో పెళ్లికూతురు దుస్తుల్లో నన్ను నేను మొదటిసారి మానిటర్‌పై చూసుకున్నప్పుడు, ఆయన చెప్పిందే నిజమనిపించింది. 'ఆయన చెప్పింది కరెక్టే. నేను అంత అందంగా లేను' అని అప్పుడు అర్థమైంది" అని అనుష్క వివరించారు. షారుఖ్ ఖాన్ సరసన ఈ అవకాశం రాకముందు తాను ఎన్నో తిరస్కరణలు ఎదుర్కొన్నానని కూడా ఆమె ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.

నయనతార పొలిటికల్ ఎంట్రీపై ఆమె భర్త విఘ్నేశ్ శివన్ క్లారిటీ

తమిళనాడులో నటి నయనతార రాజకీయ ప్రవేశంపై జోరుగా సాగుతున్న ఊహాగానాలకు ఆమె భర్త, దర్శకుడు విఘ్నేశ్ శివన్ స్పష్టతనిచ్చారు. ప్రస్తుతం తమ దృష్టి అంతా కుటుంబం, పిల్లల పెంపకం, వృత్తిపరమైన పనులపైనే ఉందని ఆయన తెలిపారు. ఈ విషయంలోనే తాము సంతృప్తిగా ఉన్నామని పేర్కొంటూ, పరోక్షంగా రాజకీయ ప్రవేశ వార్తలను ఖండించారు. తమిళనాడు ముఖ్యమంత్రిగా నటుడు విజయ్ బాధ్యతలు స్వీకరించి, పాలన సాగిస్తున్న నేపథ్యంలో.. నయనతార, త్రిష వంటి ప్రముఖ నటీమణులు కూడా రాజకీయాల్లోకి వస్తారని ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా 2031 అసెంబ్లీ ఎన్నికల నాటికి నయనతార రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తారని కొందరు అంచనా వేస్తున్నారు. ఈ ఊహాగానాలపై విఘ్నేశ్ శివన్ స్పందిస్తూ... ప్రస్తుతం తమకు కుటుంబ బాధ్యతలు, పిల్లల ఆలనాపాలన, వృత్తి జీవితమే ముఖ్యమని స్పష్టం చేశారు. మరోవైపు, నయనతార ప్రస్తుతం 'మూక్కుత్తి అమ్మన్ 2', 'డియర్ స్టూడెంట్స్', 'రక్కాయి' వంటి పలు చిత్రాలతో బిజీగా ఉన్నారు. గతంలో ఎంజీఆర్, జయలలిత వంటి సినీ ప్రముఖులు రాజకీయాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించిన చరిత్ర తమిళనాడుకు ఉంది. అయితే, నయనతార రాజకీయ ప్రవేశంపై ఆమె నుంచి అధికారిక ప్రకటన వెలువడే వరకు ఈ ఊహాగానాలు కొనసాగే అవకాశం ఉంది.



PRINTED ,PUBLISHED ,OWNED BY TEHELKA MEDIA NETWORK ,DIGITAL NEWS .Regd no:2019/28814, EDITOR :K.CHANDRA SHEKHAR, EXECUTIVE EDITOR :K.SRINIVAS RAO, G6 MES Colony, Alwal , Secunderabad -500010.e-mail:Tehelkamedianetworks@gmail.com